# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 01, మే 2024 16 పేజీలు


## మతాలు, కులాలకు మధ్య చిచ్చు పెట్టే పార్టీలను

# బొందపెట్టాలి



**కొత్తగూడెం కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్**

- కాంగ్రెస్... 420 హామీలతో అధికారంలోకి వచ్చింది...
- రేవంత్ చోటేభాయ్... మోదీ బడే భాయ్‌లా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎందుకు ఇవ్వడం లేదు
- రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదు
- 1,55,000 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి
- నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసం పనిచేస్తా

కొత్తగూడెం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త: అరచేతిలో వైకుంఠం చూపించి అడ్డగోలు వాగ్దానాలు చేసి

2 లో..

## పది ఫలితాల్లో శ్రీవిద్య ప్రభంజనం



16వ పేజీలో...




2వ పేజీలో...

# బీజేపీ ఓటమితోనే దేశ ఐక్యత

- ఇండియా కూటమి లక్ష్యం ఎన్డీయేను గద్దెదించటం
- 16 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణమద్దతు
- ఖమ్మం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ : ఉపముఖ్యమంత్రి భట్టి
- బీజేపీ పాలనలో ప్రజలమధ్య విద్వేషాలు : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- కాంగ్రెస్, కమ్యూనిస్టులకు అందుబాటులో ఉంటా : అభ్యర్థి రఘురాంరెడ్డి

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ రాక్షస శక్తిగా ముందుకొస్తున్న బీజేపిని ఎదుర్కొనేందుకే కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒకే వేదికపైని వచ్చి ఇండియా కూటిమిగా ఏర్పడ్డారని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్ స్థానం మినహా మిగిలిన 16చోట్లా కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి






## టార్గెట్ 'అబూజ్‌మడ్'

- టెక్మాటా కాకూర్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు
- ఏడుగురు మావోయిస్టులు మృతి
- ఇందులో ఇద్దరు మహిళలు

చర్ల, ప్రభాతవార్త ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల కంచుకోటగా అబూజ్‌మడ్

2లో...




# మతాలు, కులాలకు చిచ్చుపెట్టే పార్టీలను బొందపెట్టాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజలను దారుణంగా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, 420 వాగ్దానాలు చేసి ప్రజలను నట్టేటా ముంచారని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధ్వజమెత్తారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితల గెలుపును కాంక్షిస్తూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మంగళవారం రాత్రి జరిగిన కేసీఆర్ రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఈ జిల్లా మారుమూల ప్రాంతాలకు పరిపాలన చేరువ కావాలని, గిరిజన బిడ్డలకు న్యాయం జరగాలని, పరిపాలన అందాలని ఈ జిల్లాను ఏర్పాటు చేసుకున్నాం. చర్ల, వాజేడు, దుమ్ముగూడెం మండలాల వారు ఖమ్మం వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి క్లియర్‌గా చెప్తున్నారు కొత్తగూడెం జిల్లాను తీసేస్తానని చెప్తున్నారు. కొత్తగూడెం జిల్లా ఉండాలా, తీసేయాలా అని ప్రజలను అడిగారు. మీ అందరికీ లాభం జరగాలంటే ఖచ్చితంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నామా, కవిత గెలవాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చురుకు పెట్టాలి. అరచేతిలో వైకుంఠం చూపించి అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను దారుణంగా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయే. 420 వాగ్దానాలు చేశారు. కేసీఆర్ కేవలం రూ.10 వేలు రైతుబంధు ఇస్తున్నారు, మేం రూ.15 వేలు ఇస్తామని చెప్పారు కానీ అందరికీ రైతుబంధు ఇచ్చారా అని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం కూడా ఇస్తామన్నారు ఎవరికైనా తులం బంగారం వచ్చిందా అని అడిగారు. ఈరోజు మహిళలకు ప్రతీ ఒక్కరికీ కూడా రూ.2500 ఇస్తామని అన్నారు ఎవరికైనా వచ్చిందా అన్నారు. కేసీఆర్ కేవలం రూ.లక్ష రుణమాఫీ చేశారు, మీ అందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా రుణమాఫీ జరిగిందా అన్నారు. మరీ ఏమైంది కాంగ్రెస్ పాలనలో... ఏం చేశారు. మేం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలకు చట్టం చేసి చట్టబద్దత కల్పించి మీ అందరికీ న్యాయం చేస్తామని ఆ నాడు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. ఆ నాడు 24 గంటలు రైతాంగానికి కరెంట్ వస్తుంది.. కానీ ఈ నాడు కరెంట్ కోతలు ఎందుకు పెడుతున్నారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రెప్పపాటు కూడా పోని కరెంట్ ఇప్పుడు ఎందుకు పోతుందన్నారు. పినపాక నియోజకవర్గంలోని చిన్న గిరిజన గూడెం దొంగతోపుకు కూడా నీళ్లను పంపించాం. ఇప్పుడు మిషన్ భగీరథ నీరు ఎందుకు సక్రమంగా రావడం లేదని అన్నారు. గిరిజన బిడ్డలకు త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని, బ్రహ్మాండంగా అందరికీ వ్యవసాయం జరగాలని, వారి పంటలు పండాలని, వాళ్లందరికీ కూడా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి త్రీఫేస్ ఇచ్చాం. రైతులు బాధపడుతున్నారు ఇలా కొత్తగూడెం జిల్లాలో టీఆర్ఎస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రంలోనే అతి ఎక్కువ పోడు పట్టాలు ఇచ్చింది మేమే అన్నారు. 1,55,000 ఎకరాలకు పోడు పట్టాలు అందించినాం. వెంటనే రైతుబంధు కూడా అందించాం. రైతుబీమా కూడా కల్పించాం. ఇయాలా గిరిజన రైతులకు రైతుబంధు, పోడు భూములకు రైతుబంధు వచ్చిందా అన్నారు. యుద్ధం చేద్దామా.. పోరాడుదామా.. మీరంతా సిద్దంగా ఉండాలని అన్నారు. గిరిజనులు, మైనార్టీలు, బీసీలు, ఎస్సీల కోసం 1100 గురుకులాలు పెట్టి వారి బ్రతుకులు బాగుపడాలని కృషి చేశాం. మంచి ఫలితాలు తెస్తున్నారు. ఓవర్సీస్ కింద రూ.20 లక్షల స్కాలర్‌షిప్పులు ఇచ్చాం. ఇప్పుడు ఓవర్సీస్ స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. సింగరేణి బిడ్డలకు కూడా బీఆర్ఎస్ హయాంలో ఎంతో మేలు జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం సింగరేణిని కూడా ముంచే ప్రయత్నంలో ఉందన్నారు. ఇప్పుడున్న సీఎం చోటే బాయ్... మోడీ బడే భాయ్‌లా ఉన్నారన్నారు. ఇదే నరేంద్రమోడీ నేను సీఎంగా ఉన్న సమయంలో అదానీ తెచ్చే బొగ్గును తీసుకోవాలని నాపై ఒత్తిడి తెచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక టన్ను కూడా కొనమని చెప్పాను. ఈరోజు ఏది కూడా జరగలేదు. రైతుబంధు రాలేదు, కరెంట్ రాలేదు, రుణమాఫీ కాలేదు, అన్ని హామీలు కూడా అరచేతిలో వైకుంఠం చూపించి గోల్‌మాల్ చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. జిల్లాలను కూడా తీసేస్తామని చెప్పడం సరికాదు. పరిపాలన అందరికీ చేరువ చేయాలనే సంకల్పంతోనే జిల్లాలను ఏర్పాటు చేస్తే ఇప్పుడు తీసేస్తామని చెప్పడం సరికాదు. ఒక్క హామీ అయినా దేశంలో నరేంద్రమోడీ నెరవేర్చారన్నారు. మోడీ అంత దరిద్రమైన, దుర్మార్గమైన పాలనను మనం ఎప్పుడు కూడా చూడలేదన్నారు. మతాలు, కులాల మధ్య గొడవలు పెట్టే పాలన మోడీ పాలన. ఆయన ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. అలాంటి బీజేపీకి మనం ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. అందరూ ఒకసారి ఆలోచించాలని అన్నారు. విద్యావంతులు, యువకులు కూడా ఆలోచించాలని, ఇది ఆశామాషీ వ్యవహారం కాదని, తెలంగాణకు గోదావరిని లేకుండా చేస్తానని మోడీ చెప్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. మన కళ్ల ముందే మనల్ని మోసం చేస్తుంటే ఎందుకు ఊరుకుంటామని, తిరగబడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫ్రీ బస్ అని పెడితే ఆటో రిక్షా వాళ్లు బయటపడ్డారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం పోరాడుతూనే ఉంటాను అన్నారు. జై తెలంగాణ.. జైజై తెలంగాణ.. కారు గుర్తుకే మన ఓటు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావు, పార్లమెంట్ అభ్యర్థులు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టార్గెట్ 'అబూజ్‌మడ్'

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాంతం గత రెండు దశాబ్ధాలుగా ఈ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని మావోయిస్టు ఉద్యమాన్ని ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాంతర పాలన సాగించారు. గుగూల్ మ్యాప్‌లో సైతం లేని అబూబ్‌మడ్‌లో మావోయి స్టులకు పెట్టని కోట వంటిది. అటువంటి ప్రాంతంలో మావోలు పట్టుకోలో తున్నారా ..? అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే గడిచిన నెల రోజు వ్యవధిలో వరుసగా రెండు ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్నాయి. తాజాగా నారయణపూర్ కాంకేర్ జిల్లాలో సరిహద్దులోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ సంఘటనపై బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం అబూజ్‌మడ్‌లోని టెక్మాటా కాకూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో సోమవారం రాత్రి డీఆర్జీ (జిల్లా రిజర్వ్ గార్డ్) ఎస్‌టీఎఫ్ (స్పెషల్ టాస్క్‌ఫోర్స్) బృందం మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం మావోల డెన్ తారసపడింది. భద్ర తా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపా రు. ఇరువురి మధ్య కొద్ది సేవ హోరాహోరీ కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మావోయిస్టు మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో పెద్ద మొత్తంలో మావోయిస్టు సామాగ్రి కిట్ బ్యాగులు ఇతర వస్తువులు లభిం చాయి. మృతుల గుర్తింపు ప్రక్రియ సాగుతుందని డీఐజీ వెల్లడించారు.

**-కేడర్‌లో నిస్తేజం**

వరుస ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేడర్ డైలమాలో పడింది. రోజు రోజుకు పొండి ఉన్న ముప్పుతో నిస్తేజం అలుముకుంది. ఒక పక్క వరుస ఎన్‌కౌంటర్లు తాజాగా జరుగుతున్న లొంగుబాట్లతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కాలం వెళ్తదీస్తున్నారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో 90 మంది వరకు మావోయిస్టులు చనిపోయారు. ఛత్తీస్‌ఘడ్‌లో భద్రతా బలగాలపై పైచెయ్యి సాధించే మావోయిస్టుల పరిస్థితి ప్రస్తుతం అందుకు భిన్నంగా మారింది. మావోయిస్టులపై పైచెయ్యి సాధించేందుకు అక్కడ పోలీసు ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. డీఆర్జీ ఎస్‌టీఎఫ్ కోబ్రా బలగాలకు కఠినమైన శిక్షణతో పాటు శత్రువుతో ఎలా పోరాడాలి వారం నుంచి ఎలా తప్పించుకోవాలని మెలకువలతో పాటు నిఘా పెంచడం, కొరియర్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి వాటితో నైపుణ్యం సాధించారు. అందుకే మావోయిస్టులపై భద్రతా బలగాలు పైచెయ్యి సాధిస్తున్నాయి.

**-మావోల డెన్‌లో భద్రత బలగాలు**

కాకులు దూరని కారడవి ... గూగుల్ మ్యాప్‌కు కూడా అంతుచిక్కని ప్రాంతం అదే. అబూజ్‌మడ్ ఇటువంటి ప్రాంతం ఒక్కటి ఉందని కూడా బాహ్య ప్రపంచానికి తెలియదు. అటువంటి ప్రాంతాన్ని షెల్టర్ జోన్ మార్చుకుని గత రెండు దశాబ్ధాలు మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. అబూజ్‌మడ్ ప్రాంతంపై కేంద్రం, మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో పోలీసు అధికారులు దృష్టి సారించారు. మావోయిస్టు ఉద్యమాన్ని కూకటి వేళ్ళతో నిర్మూలించాలని సంకల్పించింది కేంద్ర ప్రభుత్వం. ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మూడు సంవత్సరాలలో మావోయిస్టులను నిర్మూలిస్తామని ప్రకటించారు. అందులో భాగంగా మావోయిస్టుల డెన్ అయిన అబూజ్‌మడ్‌ను టార్గెట్‌గా చేశారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంపై భద్రతా బలగాలు దాడులకు పూనుకున్నారు. నిత్యం కూంబింగ్ ముమ్మరం చేశారు. దీంతో వరుసగా రెండు భారీ ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. అబూజ్‌మడ్ ప్రాంతంపై క్రమక్రమంగా భద్రతా బలగాలు పట్టుసాధిస్తున్నాయి.

# రాజు లొంగుబాటును ఖండిస్తున్నాం

**-సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగా**

**చర్ల ప్రభాతవార్త:**

సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యుడు కిష్టారం ఏరియా కమిటీ కార్యదర్శి రాజు ఆలియాస్ అతని భార్య కమల లొంగిపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సౌత్ బస్తర్ డివిజన్ కార్యదర్శి గంగా పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. గత పదిహేడు సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్న రాజు ఉద్యమంలో పట్ల అంకిత భావంతో పనిచెయ్యలేదని అన్నారు. ఏప్రిల్ మూడవ ఉద్యమాన్ని విడారని వీళ్లు పార్టీకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పారిపోయారని తెలిపారు. రాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు మావోయిస్టు రహస్యాలను రాబట్టారని, ఈక్రమంలో రెండు మావోయిస్టుల డంప్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. పార్టీ విషయాలను పోలీసులకు చేరవేయడంతో పోలీసు బలగాలు గ్రామాలపై దాడులు చేస్తున్నాయని విమర్శించారు. ఛత్తీస్‌ఘఢ్ ఇప్పటివరకు రెండు వందల యాభై మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు కేంద్ర హోం మంత్రి చేసిన తప్పుడు ప్రకటనను ఖండిస్తున్నామని, గ్రామాల్లోని వారిని స్టేషన్‌కి పిలిపించి లొంగుబాటు అని చూపిస్తున్నారని, వారిని నయానోబయానో లొంగదీసుకుంటున్నారని విమర్శించారు. ఉద్యమంలో ఒడిదొడుకులు సాధ్యమే అని ప్రజా పోరాటంతో రాజీపడేది లేదని ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సౌత్ బస్తర్ డివిజన్ కార్యదర్శి పేరిట పంపిన లేఖలో పేర్కొన్నారు.

# బీజేపి ఓటమితోనే దేశ ఐక్యత

**(మొదటి పేజీ తరువాయి..)**

రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సిపిఐ(ఎం) ఖమ్మం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి రఘురాంరెడ్డి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అతిథులుగా హాజరయ్యారు.

**– ఎన్డీయేను గద్దె దించడమే లక్ష్యం– తమ్మినేని వీరభద్రం –**

పదేళ్ల మోడీ పాలనలో దేశానికి ప్రమాదకరంగా మారిన ఎన్డీయే ప్రధాన శత్రువుగా ఇండియా కూటమి ఆవిర్భవించిందన్నారు. దీని ప్రధాన లక్ష్యం ఎన్డీయేను ఈ ఎన్నికల్లో గద్దె దించడమేనని తెలిపారు. బీజేపి విధానపరంగా దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. బీజేపి వెనుక ప్రజల మధ్య విద్వేషాలను రగిల్చే ఓ ఫాసిస్టు సిద్ధాంతం ఉందన్నారు. బీజేపి హిందూ రాజ్యమంటే ఆ మతంలోని అగ్ర కులాల రాజ్యమని వివరించారు. భారత రాజ్యాంగంలో ముఖ్య సారాంశం సమానత్వాన్ని రూపుమాపే సనాతన మనుధర్మాన్ని బీజేపి ముందుకు తీసుకోస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డు తొలగించుకుంటే మనుధర్మాన్ని స్వేచ్ఛగా అమలు చేయాలనేది బీజేపి వ్యూహంగా పేర్కొన్నారు. ప్రతిపక్షాలే కాదు రాజకీయ పార్టీలన్నింటిని నిర్వీర్యం చేసి ఏకవ్యక్తి రాజ్యంలా దేశాన్ని మార్చాలని మోడీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆర్థిక దోపిడిని విశృంఖలం చేసేందుకు పూనుకుందని తెలిపారు. రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేసే చర్యలు చివరకు వాక్‌స్వాతంత్ర్యాన్ని సైతం హరించేలా బీజేపి వ్యవహరిస్తోందన్నారు. బీజేపిని ఓడించడం ద్వారానే దేశ ఐక్యత సాధ్యమన్నారు. రాజకీయాలు వ్యాపారమయం అయ్యాయని, అధికారంలో ఉన్న పార్టీ చుట్టూ తిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. రామసహాయం రఘురాంరెడ్డి స్థానికుడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ ఆయన స్వస్థలమని తెలిపారు. ఆయన గెలుపు బాద్యతను సిపిఐ(ఎం) స్వీకరిస్తుందని ఆయన అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసేలా చూస్తానని తమ్మినేని మాట ఇచ్చారు.

**– దేశ రక్షణకు అందరం ఏకం కావాలి: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క –**

దేశ రక్షణకు అందరం ఏకం కావాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అదిష్టానం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాను స్వయంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరానన్నారు. దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సంఘటితంగా వెళ్దామని ముందుకు వచ్చిన సిపిఐ(ఎం) నాయకత్వానికి భట్టి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సంపదను ప్రజలకు చెందేలా చూడటమే కాంగ్రెస్, కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కొద్దిమంది పెట్టుబడి దారులల చేతుల్లో పెడుతున్న బీజేపిని సాగనంపడమే ధ్యేయంగా ముందుకుకెళ్దామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

**– సిపిఐ(ఎం) సహకారం మర్చిపోలేను: రెవిన్యూ మంత్రి పొంగులేటి**

తమ్మినేని సారథ్యంలో సిపిఐ(ఎం) సహకారంతోనే 2014లో నేను ఎంపీనయ్యానని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విషయాన్ని తాను ఎప్పటికి మర్చిపోనన్నారు. అలాగే రామసహాయం రఘురాంరెడ్డికి కూడా వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. దేశంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాక కామ్రేడ్లు కోరుకున్న పాలనను అందిస్తామన్నారు. అక్షితల పేరుతో మాయమాటలు చెప్పి బీజేపీ ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. ఈ సారీ ఎన్డీయే కూటిమిని ఇంటికి పంపి నూటికి నూరుశాతం ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తామన్నారు. సిపిఐ(ఎం) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్నానాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, ఎం.సుబ్బారావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్య వీరభద్రం, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వర్లు, వై.విక్రమ్, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, మచ్చా వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, కె.పుల్లయ్య, బ్రహ్మాచారి, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, రాయల వెంకటేశ్వర్లు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మిక్కిలినేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అపహరణ కేసులో ఫోక్సో చట్టం

### ప్రభుత్వ ఆస్పత్రి వద్ద హైడ్రామా
### వైద్యపరీక్షల సమయంలో నిరసన
#### పోలీసులతో కుటుంబ సభ్యులు వాగ్వివాదం
### నిందితుడుపై పోలీస్ కేసు

*రఘునాథపాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:*

ఓ బాలిక అపహరణ కేసులో ఫోక్సో చట్టం కింద కేసు నమోదైంది. సుమారు 14ఏండ్ల బాలికను అపహరించిన ఘటనలో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక అపహరణకు గురైంది. ఓ వివాహితుడు సదరు బాలికను అపహరించి పరారిలో ఉన్నారు. కొద్ది రోజులుగా బాలిక కనిపించకపోవడంతో తండ్రి చివరకు పోలీసులను ఆశ్రయించి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో వెతికిన బాలిక ఆచూకి కోసం తండ్రి బంధువులు వారికి తెలిసిన స్నేహితుల ఇండ్లలో సైతం ఆరా తీశారు. ఈ క్రమంలో సదరు బాలిక తిరిగి ఇంటికి చేరుకున్న అనంతరం జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లింది. వెంటనే బాలిక తీసుకొని వెళ్లి పోలీసులను ఆశ్రయించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసిన అనంతరం బాలిక వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ప్రాంతానికి తమను రానివడం లేదని బాలిక కుటుంబసభ్యులు ఆస్పత్రి సిబ్బంది పోలీసులతో గోడవపడి వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద హైడ్రామా రాత్రి వరకు కొనసాగింది. ఈ మేరకు కేసును స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి బాలికను అపహరించిన ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నేరాలు-దారుణాలు

### వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి గ్రామంకు చెందిన మాదాసు వెంకయ్య (50) అనే వ్యక్తి మంగళవారం వడదెబ్బకు గురై మృతి చెందాడు. గంగిరెద్దులు ఆడిస్తూ జీవనం సాగించే వెంకయ్య ఎప్పటి లాగానే గంగిరెద్దులను ఆడించేందుకు గ్రామంలోని వీధుల్లోకి వెళ్ళి ఇంటికి వచ్చి మంచంలో కుప్ప కూలిపోయి మృతి చెందాడు. మృతుడు వెంకయ్యకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి మృతి

*కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



ఈ నెల 16వ తేదీన కల్లూరు పట్టణానికి చెందిన దంపతులు ఆత్మాహత్యాయత్నానికి పాల్పడగా భార్య పుష్పావతి అప్పుడే మృతిచెందగా, చికిత్స పొందుతున్న భర్త చల్లా నరసింహారావు మంగళ వారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వీరిద్దరి మరణంతో వీరి ఇద్దరి కుమార్తెలు అనాధాలుగా మిగిలిపోయారు. ఈ సందర్భంగా వీరి కుటుంబాన్ని బంధువులు, పట్టణ వాసులు, ప్రముఖులు పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.

### చికిత్స పొందుతూ మహిళ మృతి

*కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని శ్రీరామ్‌నగర్‌తండాలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు హెడ్ కానిస్టేబుల్ జె.రవి కథనం మేరకు ఇలా ఉన్నాయి. వాంకుడోత్ సాల్కు (50) గత 4సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. దీంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. కుటుంభీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు ఆమెను తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ రవి మంగళవారం తెలిపారు. మృతురాలి భర్త వాంకుడోత్ సక్రు స్ధానిక పోలీస్ స్టేషన్‌లో సంఘటన వివరాలను పేర్కొంటూ ఫిర్యాదు చేయటంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి గెలుపుతోనే మరింత అభివృద్ధి
### బిజెపి ఎంపీ అభ్యర్థి వినోదరావు సతీమణి



*బోనకల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి రానున్నదని ఖమ్మం బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర వినోదరావు సతీమణి వినీల అన్నారు. సోమ, మంగళవారాల్లో మండలంలోని చిరునోముల, రావినూతల గ్రామాల్లో బిజెపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మంగళవారం రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి తాండ్ర వినీల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఖమ్మంలో బిజెపి ఎంపి అభ్యర్థి గెలిస్తే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. బిజెపి పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు బిజెపి గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఖమ్మం బిజెపి ఎంపి అభ్యర్థిని గెలిపించి ఖమ్మం అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మండలాధ్యక్షులు వీరపనేని అప్పారావు, రాష్ట్ర, జిల్లా నాయకులు విజయరెడ్డి, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, దొంతు జ్వాల నరసింహారఆవు, బోళ్ల బిక్షపతి, చావా కిరణ్, తాళ్లూరి సురేష్, జిడుగు వెంకటేశ్వర్లు, మందపల్లి పాపారావు, దొంతు రాధాకృష్ణ, మర్సకట్ల స్వర్ణాకర్, బోయినపల్లి సైదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల ప్రతిభ

*బోనకల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*




మంగళవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. బోనకల్ మండల వ్యాప్తంగా 77.06 శాతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 488 మంది విద్యార్థులకు గాను 423 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల పరిధిలోని చిరునోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్.అరవింద్ కుమార్ 9.5 గ్రేడ్ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడు. ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం.ఆశ్రిత 9.3 గ్రేడ్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.అఖిల 9.2 గ్రేడ్‌తో తృతీయ స్థానంలో నిలిచింది. ఎంజెపి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి హరి గణేష్ 9.7 పాయింట్లు సాధించి ప్రతిభ చాటాడు. పది ఫలితాల్లో మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. అదేవిధంగా మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో 84.21 శాతం, ఎంజెపి బాలుర పాఠశాలలో 100 శాతం, సమీకృత బాలికల పాఠశాలలో 92.31 శాతం పదిలో ఉత్తీర్ణత సాధించారు. పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## స్విమింగ్‌ఫూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి :జీఎం



*ఇల్లందు,అర్బన్,ఏప్రిల్‌ప్రబాతవార్త30:*

సింగరేణి అధ్వర్యంలో 24 ఏరియా ఆఫీసర్స్ క్లబ్ నందు ఉన్న స్విమింగ్‌ఫూల్‌లో కార్మికుల పిల్లలకు ఈత నేర్చుకునే అవకాశాన్ని ఏర్పాటుచేసినట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యానికి స్విమింగ్ ఎంతో దోహదంచేస్తుందన్నారు. వేసవి సెలవుల్లో కాలం వృధా చేయకుండా ఇలాంటి శిక్షణలను పొందాలన్నారు. ఈ కార్యమ్రంలో అధికారలు మోహన్‌రావు, బొల్లంవెంకటేశ్వరరావు, నర్సిoహరావు, మహేష్, సందీప్, రవిక ూమార్, శివకుమార్, సాయిస్వరూప్, స్విమింగ్ శిక్షకుడు దాట్ల /శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### తాటి చెట్టు విరిగి గీత కార్మికుడు మృతి

*ముదిగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*



తాటి చెట్టు మీద నుండి కింద పడి కల్లుగీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని బాణాపురం గ్రామంలో చోటుచేసుకుంది స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం మరికంటి నాగేశ్వరరావు (55) తండ్రి వెంకటేశ్వర్లు తన వృత్తి పరంగా రోజు లాగానే మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా తాటి చెట్టు మొదలు పూర్తిగా కుళ్ళిపోయి ఉంది. అది గమనించనీ గీత కార్మికుడు రోజు లాగా చెట్టు ఎక్కడంతో అది మొదలకాడ నుండి విరిగింది. అది గమనించిన స్దానికులు హుటాహుటిన సంఘటన స్ధలానికి చెరుకోగా తాటి చెట్టు కింద ఉన్నటువంటి గీత కార్మికుడిని చూసి బయటికి తీయగా అప్పటికే గీత కార్మికుడు మృతి చెందినట్లుగా స్దానికులు తెలిపారు. వెంటనే సమాచారాన్ని ముదిగొండ పోలీసులకు తెలపగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ను సన్మానించిన పోలగాని

*కారేపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎలక్షన్ లలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇల్లందు కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, పార్టీ సీనియర్ నాయకురాలు పగడాల మంజుల ఎన్నికైనందుకు గానూ హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కారేపల్లి పట్టణ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు మంజులను కారేపల్లి లోని వారి స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోల గాని మాట్లాడుతూ మంజులను ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఎంపిక చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మురళీకృష్ణ గెలుపుకోసం పనిచేయాలి : ఎన్డీ



*ఇల్లందు,అర్బన్,ఏప్రిల్‌ప్రబాతవార్త30:*

దేశంలో కొనసాగుతున్న మతోన్మాద బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసంర సమయం వచ్చేసేందిన ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవూనురిమధు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం వారి పార్డీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మట్లాడుతూ, దేశంలో కార్పొరేట్‌ప్రభుత్వం కొనసాగుతుందని మరోసారి ఇదే ప్రభుత్వం అధికారంలోకి వస్తే సామన్య, పేద, మధ్యతరగతి వారు ఎవరు ఈ దేశంలో జీవించలేరన్నారు. కార్మిక, రైతాంగ వ్యతిరేక పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఓడించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఇందు కోసం కార్యకర్తలు, నాయకులుసహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, మోకాళ్ళరమేష్, శ్రీను, ఉదయ్, కృష్ణ, సుగుణ, శ్రీను, మోతీలాల్, వెంకన్న, ఉపేందర్, తదితరుల ు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణులైన గురుకులం విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు

### ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల యొక్క పరీక్ష ఫలితాలు మంగవారం విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో బాలురు 882మంది బాలికలు 996, మొత్తం 1,878 మంది పరీక్షలు రాయగా, 779 మంది బాలురు 932 మంది బాలికలు 1711 మంది పాసయ్యారని, ఫెయిల్ అయిన వారిలో బాలురు 103 మంది బాలికలు 64 మంది, 167 మంది ఫెయిల్ అయ్యారని, బాలురు 88.32 శాతం పర్సంటేజీ, బాలికలు 93.57 పర్సంటేజీ వచ్చిందని, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మంది 76 బాలురు 122 బాలికలు మొత్తం 198 మంది, పాసైన వారిలో 67 మంది, బాలురు 100 నంది బాలికలు మొత్తం 167 మంది పాస్ అయ్యారని, ఫెయిన్ అయిన వారిలో బాలురు 9 మంది,



బాలికలు 22 మంది మొత్తం 31 మంది, 88.16 శాతం బాలురకు పర్సంటేజీ వచ్చిందని తెలియజేశారు. బాలికలకు 81.97 మంది వచ్చిందని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాలలో 15 మంది బాలురు, ఐదుగురు బాలికలు మొత్తం 20 మంది పాసయ్యారని,100% శాతం రిజల్ట్ వచ్చిందని అన్నారు. మొత్తం 2096 మంది పరీక్షలు రాయగా 861 మంది బాలురు 1037 మంది బాలికలు మొత్తం 18 98 పాసయ్యారని, ఫెయిల్ అయిన వారిలో 112 మంది బాలురు 86 మంది బాలికలు మొత్తం 198 మంది ఫెయిల్ అయ్యారని, మొత్తంగా బాలురు 88.49%, బాలికలు 92.34% పర్సంటేజ్ రావడం జరిగిందని ఆయన అన్నారు. అశ్వారావుపేట మండలం భీమన్నగూడెంకు చెందిన కోవాసి జ్యోతిచందు బాలిక 10కు 10 రిజల్ట్ రావడం జరిగిందని, అలాగే ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, బెల్ట్ అవైలబుల్ స్కూల్‌లలో చదువుతున్న పదవ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పదవత రగతి పరీక్షలు 479 మంది రాయగా 407 మంది పాసయ్యారని 72 మంది ఫెయిల్ అయ్యారని 84.97% వచ్చిందని ఆయన అన్నారు. 10/10 రిజల్ట్ సాధించిన కోవాలి జ్యోతి చందు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## 2024 ఎస్ఎస్‌సీ ఫలితాలలో లిటిల్‌ఫ్లవర్స్ విజయ ప్రభంజనం




### 10 ఫలితాలలో ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ఎస్ఎస్‌సీ బోర్డు మంగళవారం ప్రకటించిన పది ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్‌ఫ్లవర్స్ విజయ ఢంకా మోగించి ఉమ్మడి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థులైన బిట్ల హాసిని 10/10 జీపీఏ, రేపాక నాగసాయి మోనిష్ 9.7/10 జీపీఏ, కోటగిరి దేవిప్రసన్న 9.2 /10 జీపీఏ, సేరు నాగశ్రీవల్లి 9.2/10 జీపీఏ, బోడా జాహ్నవి 9.2 /10 జీపీఏ, ఏనుక సాధ్విక్ 9.0/10 జీపీఏ, తిరువీజుల జశ్విని 9/10 జీపీఏ, కుందమల్ల వర్షిత వర్ధిని 9/10 జీపీతో పాటు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థులు మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల పేరును మారుమ్రోఇంచారు. ఈ సందర్భంగా లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో విద్యాసంస్థల డైరెక్టర్‌లు మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్‌బాబులు మాట్లాడుతూ .. విద్యార్థులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పది ఫలితాలలో లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలు తిరుగులేని విజయాలు సాధించాయని అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో సైతం లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థులే ఛాంపియన్‌లుగా నిలిచారని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంతో నెలకొల్పిన లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలు లక్ష్యానికి అనుగుణంగానే ఉత్తమ ఫలితాలను సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. లిటిల్‌ఫ్లవర్స్‌లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని రకాల పోటీ పరీక్షలలో కూడా అగ్రస్థానంలో నిలుస్తున్నారని స్పష్టం చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరోమారు తన మార్పు చాటుకున్న ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

### ట్రాఫిక్ రెగ్యులేషన్ లైన్ ఏర్పాటు
### రహదారులను ఆక్రమిస్తే కఠిన చర్యలు
### హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

పట్టణంలోని పుట్‌పాత్‌లు రోజుకు మాయమవుతున్నాయి. ఫారెస్టు ఆఫీసుకు ఆనుకుని ఉన్న పండ్ల దుకాణాలు ఇప్పటికే ఫుడ్ పాతులను ఆక్రమించారు. అక్కడితో ఆగకుండా వారిలో వారికి పోటీ తత్వం ఏర్పడి, ప్రధాన రహదారిని ఆక్రమిస్తూ దుకాణాలను ముందుకు జరుపుతూ వస్తున్నారు. దీంతో రోజురోజుకు ఫారెస్టు ఆఫీసు ఎదురుగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇది గ్రహించిన పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మంగళవారం ఈ సమస్యకు చెక్‌పెట్టారు. పండ్ల దుకాణాల ముందు ట్రాఫిక్ రెగ్యులేషన్ లైన్ ఏర్పాటు చేశారు. పండ్ల కొట్టు



వ్యాపారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. ట్రాఫిక్ రెగ్యులేషన్ లైన్ అతిక్రమించి ప్రధాన రహదారిపై తోపుడు బండ్లు, దుకాణాలు ఏర్పాటు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై మధ్పురసాద్ ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రెగ్యులేషన్ లైన్‌పై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నా ప్రాణం ఉన్నంత వరకు ఓటు వేసిన వారిని మర్చిపోను

### భద్రాద్రి డివిజన్ అభివృద్ధి నా ప్రధాన ఎజెండా
### 3 నెలల్లో రూ.59.90 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం
### ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
### భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

నన్ను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి, ప్రజల ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సాయశక్తులా కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపుతోనే రెండు దశాబ్దాలుగా రాజకీయంలో కొనసాగుతున్నానని, నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారాను తప్ప ప్రలోభాలకు కాదని, భద్రాచలం చరిత్ర ఒకసారి చూసుకుంటే ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే భద్రాచలంలో ప్రతిపక్షం ఎమ్మెల్యే ఉండేవారని, అందువలన నియోజకవర్గం అభివృద్ధి చెందడం లేదని, ఈ కారణంతోనే పార్టీ మారానని ఎమ్మెల్యే వెంకట్రావు స్పష్టం చేశారు. మూడు నెలల్లోనే వెంకటాపురం మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయించడం జరిగిందని, ఎన్నికల అనంతరం చర్ల మండలానికి ఫైర్ స్టేషన్, దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం మండలాల్లో మంచినీటి సమస్య, ఇతర సమస్యలు, అలాగే పై మండలంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నవీకరణ చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే దుమ్ముగూడెం మండలంలో గుర్రాలబైలు, లచ్చిగూడెంలో రూ.3కోట్ల నిధులతో చెక్ డ్యాం పనులు ప్రారంభించడం జరిగిందని చర్ల మండలంలోని పెద్దమిడిసిలేరులో కూడా రూ.3.3 కోట్లతో చెక్‌డ్యాం పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధి, అయిదు పంచాయతీల విలీనం, ఇప్పటికే భద్రాచలంలో కరకట్ట పనులు జరుగుతున్నాయని, సొంతిల్లు లేని పేదలకు సొంతిల్లు కల సహాకారం చేస్తానని అన్నారు. నేను గెలవడం కోసం సహాయ శక్తులా కష్టపడ్డ ప్రతి



ఒక్కరిని నేను మర్చిపోలేనని, నా మనస్సులో సుస్థిర స్థానం ఉందని అన్నారు. నా ప్రాణం ఉన్నంత వరకు ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, పార్టీలకు అతీతంగా మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ప్రజలకు డా.తెల్లం వెంకట్రావు భరోసా ఇచ్చారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, తమకే కష్టం వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.




## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజాల లక్ష్మీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డీ.నవాబ్, మండల ప్రధాన కార్ధయర్శి దొడ్డిపట్ల కోటేష్, నియోజకవర్గ మైనార్టీ సెల్ కో.ఆర్డినేటర్ ఎం.డీ.జిందాలు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఆకుల వెంకట్, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ జనరల్ సెక్రటరి పిట్టల కమల, టౌన్ ప్రెసిడెంట్ అరుణ, జాయింట్ సెక్రటరి మాలతి, ఆర్గనైజింగ్ సెక్రటరి జాయ్, అన్నపూర్ణమ్మ, శారద, ప్రేమమ్మ, మంజు, తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మెరిసిన, మైనార్టీ గురుకుల బాలికలు





**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**




స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల బూర్గం పహాడ్ గర్ల్స్ వన్ న ం ద ు విద్యనభ్యసిన్తున్న బాలికలు పదవ తరగతి ఫలితాలలో విజయ కేతనం ఎగురవేశారు. 37 మంది విద్యార్థినులకు గాను 36 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు.

ఇందులో ఎండీ జోహా మాహీన్, పీ.గ్రీష్మా 9.2 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో, ఎస్కె ఆయేషా, ఎండీ మైమున్నీసా ఏ.రష్మిత 9.0 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో, ఎం.డీ.జాస్మిన్, ఎం.డీ. జైనాబ్ 8.5 జీపీఏ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. వీరందరికి పాఠశాల ప్రిన్సిపల్ పీ.వీ. గీతాజ్యోతి, పాఠశాల కో.ఆర్డినేటర్ వీ.మల్లీవ్వరి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులకు అబినందనలు తెలిపారు.

# 8గంటల పని దినాలకై మళ్లీ పోరాడే రోజులొచ్చాయి



*మధిరరూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* 1886లో ఎనిమిదిగంటల పని దినాల కోసం పోరాడి సాధించుకున్న కార్మికుల స్ఫూర్తితో మరలా 8గంటల పని దినాల కోసం పోరాడే రోజులొచ్చాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో 138వ మేడే సందర్భంగా గోడపత్రికలను జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం వెట్టిచాకిరి ఉండేదని ఒక రోజులో ఎన్నిగంటలు పనిచేయాలో నిర్ధేశికత ఉడేందని కాదన్నారు. మరలా ఇప్పుడు అదే అంశం పునరావృతం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో కూడా స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న వెట్టిచాకిరి కన్పిస్తుందన్నారు. పేరుకు 8గంటలైనా రోజుకు 12నుంచి 16గంటలు పనిచేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో రెండోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోడీ కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ రంగాలన్నింటినీ మోడీ ప్రైవేట్‌పరం చేయడానికి కంకణం కట్టుకున్నారని విమర్శించారు. అందుకే కార్మిక శ్రేయస్సు కోసం, దేశరక్షణ కోసం మరోసారి మోడీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత కార్మికవర్గంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, నాయకులు యంగల ఆనందరావు, వూట్ల కొండలరావు, పంగా శేషగిరిరావు, అన్నవరపు సత్యనారాయణ, వూట్ల కామేశ్వరరావు, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా



*మధిరరూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కృష్ణాపురంలోని ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపర్చారు. పాఠశాలకు చెందిన ఆదూరి విశ్వాస్, కంది గణేష్, నరేంద్రకుమార్, రామకృష్ణ 9.5జీపీఏ, మహేంద్ర, వత్తు మహేందర్ 9.3జీపీఏ సాధించారు. ఈ విద్యార్థులను ఏటీపీ శ్రీను, కృష్ణ, సాజిద్ అభినందించారు.

మహాదేవపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 15మందికిగానూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. దెందుకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 43మంది విద్యార్థులకుగానూ 39మంది(91శాతం) ఉత్తీర్ణులయ్యారు. పి.షామీమ్ 9.8జీపీఏ సాధించింది. మర్లపాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 17మంది విద్యార్థులకుగానూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. జయశ్రీ 10జీపీఏ, రామ్మోహన్‌రెడ్డి 9.7జీపీఏ, నందిని 9.3జీపీఏ సాధించారు. సిరిపురం జీహెచ్ఎస్ పాఠశాలలో 36మంది విద్యార్థులకు 27మంది(75శాతం) ఉత్తీర్ణులయ్యారు. జాన్‌బీ 9.8జీపీఏ సాధించింది. మడుపల్లి హైస్కూల్లో మనుబోలు కావ్య 9.5జీపీఏ సాధించింది. మాటూరు పాఠశాలలో 21మంది విద్యార్థులకుగానూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లీష్‌మీడియంలో 14మందికిగానూ 14మంది ఉత్తీర్ణత సాధించారు. తెలుగుమీడియంలో ఏడుగురు విద్యార్థులకుగానూ ఏడుగురు ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీష్‌మీడియంలో జి.రేష్మశ్రీ 9.0జీపీఏ, ఆర్.హర్షిత 8.8, వి.శృతి 8.7, కె.నాగమల్లేశ్వరి, ఎం.కావ్య 8.3, పి.ప్రవీణ్‌కుమార్ 8.0జీపీఏ సాధించి విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నం చేస్తుంది





*మధిరరూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందుకు బీఆర్ఎస్ పార్టీ కూడా సహకరిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. మంగళవారం సాయంత్రం మధిరలోని శ్రీరస్తు పంక్షన్ హాల్‌లో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అభ్యర్థి రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అప్రజాస్వామిక బీఆర్ఎస్ పార్టీని బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని తెలిపారు. మూడు నెలల్లోనే మేము చెప్పిన గ్యారెంటీలను అమలుచేసి చూపించామన్నారు. పేదలకు మేము చెప్పినట్లుగా ప్రతి నియోజకవర్గంలో 3500 రెండు గదుల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పూర్తికాగానే అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రెండు గదుల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మూడునెలల్లోనే 90శాతం మంది రైతులకు రైతుబంధు వేయడం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చెప్పిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయకుండా పాలన చేశారని ఆరోపించారు. అందుకే ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో తిరుగుతుంటే అధికారంలో ఉన్నప్పుడు హామీలు అమలుచేయకుండా మళ్లీ ఇప్పుడు వస్తున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ మీటింగ్ పెడతాడు... ఆయనే కరెంట్ కట్‌చేయించుకుంటాడు.. ట్విట్టర్‌లో మాత్రం కరెంట్ కట్ అంటూ పెడతాడని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆడబిడ్డలను మహాలక్ష్ములుగా చూస్తున్నామని చెప్పారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ తరపున పోటీచేస్తున్న నామా నాగేశ్వరరావు ఎంపీగా గెలిస్తే కేంద్రమంత్రి ఎలా అవుతారో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక గూటి పక్షులేనని ప్రజలు దీన్ని గమనించాలని సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి అ ది. కా ం ం లో కి ాా ు ు ్ ద ని పేర్కొన్నారు. కేసీఆర్ బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేయించేందుకు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆగస్టు 15వతేదీలోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మద్దినేని బేబీస్వర్ణకుమారి, డాక్టర్ కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు మిరియాల రమణగుప్తా, కోట వెంకటకృష్ణ, చావా వేణు, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, టీవీ.రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## చిన్నం శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం



*మధిరరూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* మధిర ఆర్టీసీ డిపోలో సహాయ కంట్రోలర్‌గా పనిచేసి మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన చిన్నం శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని డిపో మేనేజర్ డి.శంకర్రావ్, కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సౌమ్యుడు, స్నేహశీలి, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉత్తమ చోదకుడిగా ఆర్టీసీ అధికారుల నుంచి పలు అవార్డులు, ప్రశంసలు పొందిన శ్రీనివాసరావు వాకర్స్‌క్లబ్ సభ్యుడిగా ఉండటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు, క్లబ్ సభ్యులు వేమూరి సునీల్, టీవీరెడ్డి, ఎర్రి వీరయ్య, అబ్బూరి రాజు, పరాంకుశం శ్రీనివాసరావు, కాజా శ్రీనివాసరావు, నంబూరి శ్రీహరి, దోకుపర్తి సత్యంబాబు, రాంబాబు, మేడిశెట్టి రమేష్, రాయపూడి నాగభూషణం, అమరా నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, చేడే రామకోటేశ్వరరావు, అప్పన లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, నేరెళ్ల శ్రీనివాసరావు, గొండేల మురళీ, నాళ్ల నారాయణ, రంగిశెట్టి శ్రీనివాసరావు, వెంకన్న, కోనా జగదీష్, శ్రీనివాసరావు, బ్రహ్మం, వంగూరి గోపి, మేడిశెట్టి కేశవరావు, చిత్రపు రమణ, మధిర డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జ్ డీసీఎన్ రెడ్డి పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో భరత్ విద్యార్థుల ప్రభంజనం



*మధిరరూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మధిరలోని భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉజ్వల్, అనిల్, అనూష, ఐశ్వర్య లేఖన, బిందు అనే ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 10జీపీపీ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపర్చారు. అలాగే ఐదుగురు విద్యార్థులు 9.8జీపీఏ, 24మంది విద్యార్థులు 9జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులను పాఠశాల అధినేత శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, డీన్ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉమా, స్రవంతి, నాగరాజు, పాషా, అజీమ్, గణేష్, రమేష్ అభినందించారు.

## పది ఫలితాల్లో శ్రీనిధి విద్యార్థుల విజయకేతనం

*మధిరరూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:* పది పరీక్షా ఫలితాల్లో మధిర మండలం ఆత్కూరులోని శ్రీనిధి టెక్నోస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. 58మంది విద్యార్థులకుగానూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన లక్కిరెడ్డి నవ్య నందిని 10జీపీఏ, నలుగురు విద్యార్థులు 9.8జీపీఏ, 8మంది విద్యార్థులు 9జీపీఏకిపైగా మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ అంజన్‌బాబుతోపాటు డైరెక్టర్ సీహెచ్.చందు, ఉపాధ్యాయులు రవి, ప్రసాద్, చిన్నా, నాగరాజు, ప్రవీణ్‌లు అభినందించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పదవీ విరమణ పొందిన జీఎం పర్సనల్ బసవయ్యకు ఘన సన్మానం

*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ పర్సనల్ విభాగంలో సుమారు 36 సంవత్సరాల పాటు పనిచేసి సుమారు పదేళ్లపాటు జనరల్ మేనేజర్గానే పనిచేసి పదవీ విరమణ పొందిన జీఎం పర్సనల్ (వెల్ఫేర్, ఆర్సీ) కే. బసవయ్యను జీఎం పర్సనల్ ఐఆర్,పీఎం హనుమంతరావు, జీఎం పర్సనల్ సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ల ఆధ్వర్యంలో సన్మానించారు. అదే విధంగా వెల్ఫేర్, ఏఈపీఏటీబీ సెల్, ఆర్సీ, ఐఆర్ అండ్ పీఎం, ఈఈసెల్, ఈఆర్సీ, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సీపీఆర్ఎంఎస్ విభాగాల ఏజీఎంలు (పర్సనల్), డీజీఎం (పర్సనల్)లు, పర్సనల్ మేనేజర్లు, డీవైపీఎంలు, సీనియర్ పీవోలు, ఇతర అధికారులు, పర్సనల్ విభాగం సిబ్బంది సింగరేణి ప్రధాన



కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం పూలమాలలు, శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీఎం బసవయ్య పర్సనల్ విభాగంలో సుధీర్ఘ సర్వీసులో అంకితభావం, క్రమశిక్షణ, సమయపాలనతో కష్టించి పనిచేశారని కొనియాడారు. ముఖ్యంగా కారుణ్య నియామకాలు, ఇంటర్నల్, ఎక్స్టర్నల్ ఉద్యోగ నియామకాల్లో, పరీక్షల నిర్వహణలో, స్పోర్ట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించడంలో ఎంతో కృషి చేశారని అన్నారరు. తన శేష జీవితం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ అజయ్కుమార్, వరప్రసాద్, వేణ/గోపాలరావు, వైపీఎల్ వరప్రసాద్, వెంకటేశ్వరరావు, పర్సనల్ మేనేజర్లు ముకుంద సత్యనారాయణ, సీవీఎస్ మూర్తిలు, డీజీఎండీవైపీఎంలు సుశీల్కుమార్, అనీల్, ప్రవీణ్, సంతోష్, నాగేశ్వరరావు, సీనియర్ పీవోలు జీకే కిరణ్కుమార్, టి.శ్రీనివాసరావు, తిరుపతి, కే.శ్రీణివాస్లు పాల్గొన్నారరు.

## మోడీ వ్యతిరేక విధానాలపై పోరాట ప్రతినపూనండి



*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ప్రపంచ కార్మిక వర్గం 138 ఏళ్ల క్రితం 8 గంటల పనిదినం, అనేక హక్కులను, సౌకర్యాలను సాధించుకుందని, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం అనుభవిస్తున్న 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని మోడీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని, మోడీ వ్యతిరేక విధానాలపై మేడే సందర్భంగా పోరాట ప్రతినబూనాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు విశ్వనాథం పిలుపునిచ్చారు. 8 గంటల పని విదానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు మోడీ ఆలోచిస్తున్నారని, కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెచ్చిందని, మోడీ మతోన్మాద పాసిస్టు కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని, దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఇఫ్టూ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కారర్యక్రమంలో అమరాజ్జి గట్టయ్య, మారుతిరావు, ఆలీముద్దీన్, సంజీవరెడ్డి, నాగేశ్వరరావు, చంద్రయ్య, పెద్దబోయిన వెంకటేష్, పెండ్యాల రాజయ్యలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన రాజేశ్వరరావుకు సన్మానం



*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఐఎన్టీయూసీ నేత బొటిక రాజేశ్వరరావును గాంధీపథం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. శాలువ కప్పి సత్కరించి పూలమాలలు వేశారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీపథం నాయకుడు చింతలచెర్వు గెర్షోమ్, యూనియన్ల నాయకులు త్యాగరాజన్, గొల్లపల్లి దయానంద్, నాగభూషనం, శరభలింగం, రామారావు, వీరభద్రం, చిలక రాజయ్యలు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాలలో అనాథలకు ప్రవేశాలకు ఆహ్వానం

*కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

అనాథలు, నిరుపేదల బాలికలకు ఎటువంటి ప్రవేశపరీక్ష లేకుండా పాలిటెక్నిక్ కళాశాలలో మూడుసంవత్సరాల డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి వి.విజేత ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశాల మేరకు సోమవారం జిల్లా సంక్షేమశాఖ విడుదల చేసిన ప్రకటనలో హైదరాబాద్లోని దుర్గాబాయి దేశ్ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణా సంస్థలో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమో ఇన్ సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు లేక తల్లి కానీ తండ్రి మరణించిన నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కులం (అనాథలకు అవసరం లేదు), ఆదాయ దృవీకరణ (అనాథలకు అవసరం లేదు), మరణ దృవీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలు, పాస్పోర్టుసైజ్ ఫోటోలతో ఈనెల 17తేదీలోగా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో అందజేయాలని కొరారు. ఎంపికయిన విద్యార్థినులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

## పదోతరగతి ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు సాధించిన సెయింట్జోసెఫ్ పాఠశాల



*రుద్రంపూర్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

స్థానిక రుద్రంపూర్లోని ధన్బాద్లో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి సంచలనం సృష్టించారు. 10కి 10 గ్రేడ్ పాయింట్లు ఏడుగురు విద్యార్థులు, 9.0 గ్రేడ్ పాయింట్లు 20 మంది విద్యార్థులు సాధించారు. అత్యాధునిక విద్యా విధానాలు, అత్యుతనతమ అకాడమిక్ ప్రోగ్రాం అధ్యాపకుల విశేష కృషి ఈ సంచనాలకు మూలమని ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్రెడ్డి తెలిపారు. ప్రత్యేకంగా వారిని అభినందించారు.

## పదవీ విరమణ పొందిన వారికి సన్మానం

*రుద్రంపూర్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో 35 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన తుంగ ఎల్లయ్య (ఎలక్ట్రీషియన్)ను ఏరియా వర్క్షాప్ హెచ్వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సన్మానం చేరశారు. ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, డీవైజీఎం కనకయ్యలు పాలొనగని వారిని సన్మానించారు. సింగరేణి సంస్థలో యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో తనకిచ్చిన పనిని పూరినత చేసే వారు, పదవీ విరమణ పొందిన ఎల్లయ్య అధికారులు, సూపర్వైజర్లు, తోటి ఉద్యోగుల మన్ననలు పొందారని అన్నారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్షాప్ ఇంజనీర్లు శంకర్, అనీల్, ఉపేందర్బాబు, ఎండీసత్తార్పాషా, మధు కృష్ణ, వై.రవి, రమేష్బాబు, భానుచందర్, మనోజ్ యాక్టింగ్ సూపర్వైజర్ యాకుబుద్దీన్, కరుణాకర్, నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండలంలోని ఆరు పాఠశాలల్లో 84 శాతం మేర ఉత్తీర్ణత



*చంద్రుగొండ, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

మండలంలోని ఆరు పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో 84 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారు. ఆరు పాఠశాలల్లో 233 మంది పరీక్షలు రాయగా వారిలో 195 మంది విద్యార్థులు ఉతీనతర్ణులయ్యారు. చంద్రుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మహ్మద్ ఆసియా 9.5 గ్రేడ్ పాయింట్లు సాధించి మండలంలో టాపర్గా నిలిచింది. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 130 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. కోకలగూడెం జెడ్పీ పాఠశాలలో 24 మందికి 22 మంది పాసయ్యారు. కస్తూర్బా విద్యాలయంలో 32 మందికి గాను 26 మంది, మద్దుకూరు జెడ్పీ పాఠశాలలో నలుగురికి నలుగురు ఉత్తీర్ణులయ్యారు. రేపల్లెవాడ జెడ్పీ పాఠశాలలో 28 మందికి గాను 22 మంది, స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో 14 మందికి గాను 14 మంది పాసయ్యారు. జెడ్పీ పాఠశాలకు చెందిన తన్మయికి 9.0 గ్రేడ్ పాయింట్లు మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. కేజీబీవీకి చెందిన షేక్ ఆఫ్రిన్ 8.8 గ్రేడ్ సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచించారు. మండలంలో ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం మేరకు సాధించలేకపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## రఘురామిరెడ్డి గెలుపును ఏ శక్తి ఆడ్డుకోలేదు: కూనంనేని



*కొత్తగూడెం, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడినడ గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరీక్షంగా సహకరించే ఏ శక్తి అడ్డుకోలేదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్, సీపీఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు విశ్వసిస్తున్నారని, వారినమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్పాషా, తుళ్లూరు బ్రహ్మయ్య, కొత్వాల శ్రీను, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జేవీఎస్ చౌదరి తదితరులు పాల్గొనానరనరు.

## నేటి నుంచి వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:

నేటి నుంచి ఈనెల 31 వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ - జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాల్లో 14యేళ్ల లోపు వయసు కలిగిన బాలబాలికలకు వారు ఎంపిక చేసుకున్న క్రీడాంశంలో ఉచితంగా శిక్షణను అందించి వారి క్రీడానైపుణ్యాన్ని పెంపోందిస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు నుంచి ఎనిమిది గంటల వరకు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు క్రీడా శిబిరాలు కొనసాగుతాయన్నారు.

క్రీడా శిబిరాల వివరాలుః-

| క్రీడాంశం | ప్రాంతం | శిక్షకుడు |
|---|---|---|
| అథ్లెటిక్స్ | ఆచార్యజయశంకర్‌మైదాన్, రుద్రంపూర్ | పి.నాగేంద్రబాబు |
| రెజ్లింగ్(కుస్తి) | 3ఇంక్లైన్ గ్రౌండ్, రామవరం | పి.కాశీహుస్సేన్ |
| బాక్సింగ్ | జెడ్పిహెచ్ఎస్, చుంచుపల్లి | ఎం.మానస |
| వాలీబాల్ | ఎస్ఆర్. ప్రభుత్వడిగ్రీ కళాశాల, కొత్తగూడెం | కవిత |
| ఉషు | ఎస్ఆర్. ప్రభుత్వడిగ్రీ కళాశాల, కొత్తగూడెం | వి.రమేశ్ |
| కరాటే | ఎస్ఆర్. ప్రభుత్వడిగ్రీ కళాశాల, కొత్తగూడెం | ఈ.శ్రీధర్ |
| హాకి | ఎస్ఆర్. ప్రభుత్వడిగ్రీ కళాశాల, కొత్తగూడెం | ఎస్కె.ఇమాం |
| థైక్వాండో | ప్రభుత్వ పాఠశాల, లక్ష్మిదేవిపల్లి | ఈ.మొగిలి |
| టెన్నిస్ | ప్రగతిమైదాన్, కొత్తగూడెం | చలం |
| అర్చరీ | శ్రీనివాసనగర్ కాలనీ, పాల్వంచ | టి.కల్యాణ్ |
| టెన్నిస్ | శ్రీనివాసనగర్ కాలనీ, పాల్వంచ | కె.దేవేందర్ సాయిరాం |
| ఫుట్‌బాల్ | జూనియర్ కళాశాల మైదానం, భద్రాచలం | ఎల్.పవన్ |
| కరాటే | జెడ్పీహెచ్ఎస్, అశ్వాపురం | టి.సుబ్రమణ్యం మురుగన్ |
| ఫుట్‌బాల్ | రన్స్ అండ్ గోల్స్ మైదానం, రోంపేడు, | ఇల్లెందు కె.రాకేశ్ |

## ప్రగతి రథంలో నుంచే ప్రజలకు పలకరించిన కేసీఆర్



జూలూరుపాడు, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం బయల్దేరిన మాజీ సీఎం కేసీఆర్ జూలూరుపాడు సెంటర్‌లో ప్రగతి రథం నుంచే విక్టరీ చూపుతూ ప్రజలకు అభివాదం చేశారు. కేసీఆర్ వస్తున్నారని సమాచారంతో పలువురు అభిమానులు రోడ్డు వెంట కేసీఆర్‌ను చూసేందుకు నిలిచారు. భారీ కాన్వాయ్‌తో వెళ్తున్న కేసీఆర్ వాహనం గ్రామ సెంటర్‌లో నిదానంగా వెళ్లింది.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## వీఆర్ఏ పూరేటి మృతి

జూలూరుపాడు, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:



పాపకొల్లు వీఆర్ఏగా పనిచేస్తున్న పూరేటి వెంకటేశ్వర్లు మంగళవారం మృతి చెందారు. అనారోగ్యంతో పూరేటి మృతి చెందారని సమాచారం తెలుసుకున్న సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, నాయకులు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూ ధన్‌రావు, వేల్పుల నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, లాలు నాయక్, చౌడం నరసింహారావు, పోతురాజు నాగరాజు, రామిశెట్టి రాంబాబు, నవీన్ రాథోడ్, అరిగెల నరసింహారావు, మాడుగుల నాగరాజు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో చేరికలు



పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలయ్యారు. సోమవారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ రోడ్‌షో, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను మంత్రి పొంగులేటి మూడు రంగుల కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీఆర్‌కే ఆచార్యులు, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కర్‌రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాపర్తి వెంకటాచారీ, డైరెక్టర్లు కనగాల నారాయణ, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బర్ల వెంకటరమణ, జమాల్ సైదులు, వాసుమళ్ల సుందరరావు, కాల్వ రామారావు, వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, సమ్మిడి జనార్ధన్‌రెడ్డి, కొత్తపల్లి సోమయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, దాసరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 82.82 శాతం ఉత్తీర్ణత

### - మండలంలో ప్రథమ స్థానంలో ముగ్గురు విద్యార్థులు

జూలూరుపాడు, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:

మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జూలూరుపాడు మండలానికి చెందిన విద్యార్థులు 82.82 ఋశాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 291 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 241 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 8.8 జీపీఏతో పాపకొల్లు పాఠశాలకు చెందిన విద్యార్థులు



న వ్య శ్రీ , నవీన్ తేజ, ఏజీహెచ్ఎస్ పడమటి నర్సాపురం పాఠశాలకు చెందిన విద్యార్థులు ముగ్గురు ప్రథమ స్థానంలో నిలిచారు. జూలూరుపాడు పాఠశాలలో 30 మందికి గాను 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గుండెపుడి పాఠశాలలో 11 మంది విద్యార్థులకు గాను ఏడుగురు, పాపకొల్లు పాఠశాలలో 52 మందికి గాను 50 మంది, పడమటి నర్సాపురంలో 45 మందికి గాను 35 మంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 36 మందికి గాను 32 మంది పాసయ్యారు. మండల ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను పాపకొల్లు హెచ్ఎం ఎస్కే మీరాసాహెబ్, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ మెంబర్ కొదుమూరి కోటేశ్వరరావులు విద్యార్థులను అభినందించారు.

## లారీ డ్రైవర్ కూతురు మండల టాపర్

### - పది ఫలితాల్లో అందరికంటే ఫస్ట్ వచ్చిన ఆఫియా- ఆఫియాను అభినందించిన ఉపాధ్యాయులు

చంద్రుగొండ, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:

నిరుపేద కటుంబంలో జన్మించిన ఆఫియా అందరిలా కాకుండా పది ఫలితాల్లో అందరికంటే ఫస్ట్ వచ్చి అందరికీ తన కుటుంబాన్ని పరిచయం చేస్తున్న ఆఫియాను అందరూ అభినందించి తీరాల్సిందే. మంగళవారం వెలువడిన 10 ఫలితాలలో మండలటాపర్‌గా నిలిచిన ఆఫియాపై ప్రబాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం... చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జావీద్, షాహీన్ దంపతులకు ఇద్దరు అమ్మాయిలు. వారిది చాలా నిరుపేద కుటుంబం. తండ్రి జాహీద్ లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. భార్య షాహిన్‌కు చదువులేకపోయినా ఇదనదరు అమ్మాయిలను చదువులపై దృష్టి మళ్లించి అందుకు కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, తండ్రి చేస్తున్న లారీ డ్రైవింగ్ గురించి పిల్లలతో చర్చిస్తూ మీరు మాలా కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలబడాలంటూ అర్థం చేసుకునేలా అమ్మాయిలకు చెప్తూ ప్రైవేట్ పాఠశాలల్లో చదివించుకోలేక ప్రభుత్వ పాఠశాలల్లోనే అమ్మాయిలను చదివిస్తున్నారు. పెద్దమ్మాయి ఇంటర్ సెకండియర్ చదువుగా, రెండో అమ్మాయి ఆఫియా స్థానిక ప్రభుత్వ జెడ్పీ పాఠశాలలో పదో తరగతి చదివి మంగళవారం వెలువడిన ఫలితాల్లో అందరికంటే ఎక్కువ 9.5



గ్రేడ్ పాయింట్లు సాధించి మండల టాపర్‌గా నిలిచిన ఆఫియాకు పాఠశాల ఉపాధ్యాయులు స్వీట్లు తినిపిస్తూ మిఠాయిలు పంచుతు ఆఫి యాతో పాటు తన తండ్రి జావిద్‌ను అభినం దించారు.

**- మనసున్న మహారాజులు ఎవరైనా సహకరిస్తే ఐఏఎస్ అవుతాను**

అదే నా గోల్, మనసున్న మహారాజులు ఎవరైనా సహకరిస్తే ఖచ్చితంగా ఐఏఎస్ అవుతానని ఆఫియా అన్నారు. పదో తరగతిలో తాను సొంతగానే ఇంట్లోనే చదువుకుంటూ ఎలాంటి ట్యూషన్లకు వెళ్లకుండానే ఇంటి వద్దనే చదువకుంటూ అమ్మకు తోడుగా అమ్మకు తాను ఇంటి పనిలో సాయం చేస్తూనే కుటుంబ ఆర్థిక బాధలు చూస్తూ ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రులతో పాటు చదువు నేర్పిన గురువులకు స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని కష్టపడి చదవడంతో 9.5 మార్కులు సాధించాను. చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం లక్షల రూపాయలు జీతాలు వెచ్చించి చదువులు మనకు నేర్పిస్తున్నారని, వసతులు కల్పిస్తున్నారు. అలాంటప్పుడు చదువుపై ఏకాగ్రత పెట్టి చదివితే నాకంటే ఎక్కువ చదవగల వారు మా పాఠశాలలో కూడా ఉన్నారు. వారికి సరైన అవగాహన లేకనో, తల్లిదండ్రులు వారి కుటుంబ పరిస్థితులను తెలుపకపోవడంతో కానీ కొందరు చదువులో ముందుకు వెళ్లలేక పోతున్నారు.

## పది ఫలితాల్లో విద్యార్థుల హవా

పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో శ్రీచైతన్య విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పరీక్ష ఫలితాల్లో 47 మంది విద్యార్థులకు 47 మంది వందశాతం ఉత్తీర్ణత సాధించి అద్భుత ప్రతిభ కనపర్చారు. పి.సుధీష్ణ 9.8 జీపీఏ, లిఖిత సాయి 9.7 జీపీఏ, టి.వినీత్ర సాయి దొర 9.7 జీపీఏ, వీటితో పాటు 13 మంది విద్యార్థులు 9 జీపీఏ పైన సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జి నాగబాబు, వర్ధిని, శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరిని పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్‌లు అభినందించారు.

# బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తలు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ఆరాచక పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు పదేండ్లు పోరాడి పార్టీని గెలిపించుకున్నారని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంటరీ పార్టీ సమన్వయ కమిటి సమావేశంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు వచ్చిన పార్టీకి అండగా ఉంటూ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా పార్టీని కాపాడారని, వారి త్యాగం, వారి ధైర్యసహాసాలు మరువలేనివని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ ఖిల్లా అని పార్టీకి కంచుకోట లాంటిదని ఆయన వివరించారు. పదేళ్లలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ పార్టీని ఓడించి బుద్దిచెప్పుతూనే ఉన్నారన్నారు. ఎవరు ఉన్నా లేకపోయినా జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలే అండగా ఉండి పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. కార్యకర్తల కష్టం వృదా కానివ్వమని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. దేశంలో సంపదను దోచుకుంటూ అంబాని, అదానికి కట్టబెడుతున్న బిజేపి ప్రభుత్వం గద్దె దిగే సమయం ఆసన్నమైందన్నారు. ఈ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్లమెంటరీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ దుకాణం మూసుకోవడం ఖాయమన్నారు. రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లా పర్యటనకు వచ్చిన కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఈ జిల్లాకు తీరనిద్రోహం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి , డిసిసి చైర్‌పర్సన్ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి తనిఖీలు**

**ఖమ్మం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి.కోల్టే, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో పివో, ఏపివో, ఓపివోలకు విధులపై చేపట్టిన శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివో, ఏపివో, ఓపివోలు ఒక టీమ్‌ల పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ల సిటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహ ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు 1,2,3 ఎన్నికల సందర్భంలో ఏఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, ఆవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏవిధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్దమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ అధికారులు విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటి సర్టిఫికేట్ అందజేస్తున్నట్లు దీనితో ఆయా సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటును వినియోగించు కోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు ఎల్.రాజేందర్, మధు, మాస్టర్ ట్రెయినర్లు శ్రీరామ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ నోడల్ అధికారి అలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో తిరుగులేని విజేత త్రివేణి

**- సత్తాచాటిన విద్యార్థులు**

**- అభినందించిన డైరెక్టర్లు**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో సంచలన విజయం సాధించి చరిత్రను తిరగరాశారు త్రివేణి స్కూల్ విద్యార్థులు. మార్కుల వరంపరంతో తమ సత్తా చాటుకున్నారు. టాప్ గ్రేడ్‌లను సాధించి తమకంటూ ఓ ముద్రను వేసుకున్నారు. రాష్ట్రంతో పాటు జిల్లాలో కూడా తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నారు. ప్రతీ ఏడాది ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు అసమాన్య ప్రతిభను కనపరుస్తూ నూరుశాతంఫలితాలతో అందరితో ఔరా అనిపించుకుంటున్నారని విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ విద్యార్థులు ఎస్ఎస్‌సీ గ్రేడ్‌లలో జీపీఏ ప్రకారం 10కి 10 జీపీఏ పాయింట్లు 71 మంది సాధించారని అన్నారు. ఇది గతం కంటే ఘనంగా సాధించామని, అలాగే 9.8కి పైగా పాయింట్లను 149 మంది విద్యార్థులు, 9.0కి పైగా పాయింట్లు 538 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. కొత్తగూడెం త్రివేణి హైస్కూల్‌లో 11 మంది 10కి 10 పాయింట్లు సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని చాటి చెప్పారు. 23 మంది 9.8 జీపీఏలు, 39 మంది 9.7 పైగా పాయింట్లు, 94 మంది 9.0 పైగా గ్రేడ్లు సాధించారు. 226 మంది 8.0 పైగా పాయింట్లు సాధించారని డైరెక్టర్ వెల్లడించారు. కొత్తగూడెం పట్టణంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో తనకంటూ ఒక ప్రత్యే కతను త్రివేణి కలిగి ఉందన్నారు. అనుభవం, అంకిత భావ ఒగల బోధనా సిబ్బంది ఉండటం వల్ల ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైం దన్నారు. విజయం సాధించిన విద్యా ర్థులకు త్రివేణి పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్వో మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివా స్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు అభినందనలు తెలిపారు.






## పదవీ విరమణ పొందిన అధికారులు శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**- పదవీ విరమణ పొందిన వారిని సన్మానించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. పోలీస్‌శాఖ నుంచి ఉద్యోగ విరమణ పొందిన అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా పీసీఆర్ ఎస్సై బి.శ్రీనివాసరావు, ఎస్‌బీ ఏఎస్సై పి.వసంతరావు, భద్రాచలం టౌన్ ఏఎస్సై నరసింహారావు, బూర్గంపాడు ఏఎస్సై వైవీవీ సత్యనారాయణలను సన్మానించారు. సుదీర్ఘకాలంగా వివిధ విభాగాల్లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలు అందించిన అధికారుల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఏసోబు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ ఫీజు చెల్లించేందుకు నేడే ఆఖరితేది

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనరాణి**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30 – ప్రభాతవార్త:**

జిల్లాలోని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంప్రూవ్‌మెంట్, సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించేందుకు మే2వ తేదీ చివరి తేదీ అని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మార్చిలో పరీక్షలు రాసిన మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం కూడా మే 2వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని, ఫెయిల్ అయిన వారి కోసం ఆయా కాలేజీల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. ప్రైవేట్ కాలేజీలు, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు వేసవి సెలవుల్లో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదని సూచించారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు

**మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య**

**ఖమ్మం ప్రభాతవార్త:**




ఖమ్మం లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘు రాంరెడ్డికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య వెల్లడించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ,ఎస్టీ,బీసి మైనార్టీల రిజర్వేషన్లను తొలగిస్తామని, రాజ్యాంగాన్ని మార్చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని, అధికారంలోకి రాకముందు ఒక మాదిరిగా అధికారంలోకి వచ్చాక మరో మాదిరిగా ప్రకటనలు చేస్తూ సామాన్య మద్యతరగతి అణగారిన వర్గాల ఓట్లను దండుకొని దళితులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ లౌకిక వాదంతో ముందుకు సాగుతున్నారని అందుకే వారికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని మాల ప్రజాసంఘాల జేఏసి వర్కింగ్ చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపూజు రమేష్‌బాబు, మన్నె శ్రీధర్‌రావు, తుంపరి శివ తెలిపారు. ప్రజలకు మేలు చేసే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని రిజర్వేషన్లు తొలగించే బీజేపిని ప్రజలు ఆదరించవద్దని కోరారు. విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు శివ, వాసు, గద్దం నితిన్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో న్యూవిజన్ విజయ విహారం

**ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
మంగళవారం ప్రకటించిన 10వతరగతి వార్షిక ఫలితాల్లో నగరంలోని న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి 48మంది విద్యార్థులు 10కి 10గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించి జయకేతనం ఎగరవేసిందని తెలిపారు. ఒకే ఒక బ్రాంచి నుంచి సాధించిన ఘనవిజయమిదని తెలిపారు. తమ పాఠశాల నుండి 10కి 10గ్రేడ్ పాయింట్లు సాధించిన వారు 48మంది కాగా, 9.8గ్రేడ్ పాయింట్లు సాధించిన వారు 61మంది, 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించిన వారు 57మంది, అదే విధంగా 9.5గ్రేడ్ పాయింట్లు సాధించినవారు 62మంది, 9.3గ్రేడ్ పాయింట్లు సాధించినవారు 40మంది ఉన్నారని, 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె.ప్రసాద్ తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, డైరెక్టర్ హెచ్.గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్ ప్రిన్సిపాల్, యండి.అబాద్ అలీ, జెవి మైఖేల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## టెన్త్ ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం

**ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల అత్యుత్తమ ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం త్రివేణి పాఠశాలకు సంబంధించిన పదో తరగతి ఫలితాలను 10జిపిఏ సాధించిన విద్యార్థులు 71, 9.8పైన సాధించిన వారు 149మంది, 9.7 సాధించిన వారు అపైన జిపిఏ సాధించిన వారు 227 మొత్తం తొమ్మిది అపై జిపిఏ సాధించిన వారు 538, 8 అపైన జిపిఏ సాధించిన వారు 902 కాగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి మొత్తం 216 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరుకాగా 10జిపిఏ సాధించిన వారు 13,9.8 ఆపైన జిపిఏ సాధించిన వారు 25 మంది విద్యార్థులు 9.7 ఆపైన 38, 9.5 అపైన 52,9.3ఆపైన 68, 9.2 ఆపైన 95 9 పైన జిపిఏ సాధించిన విద్యార్థులు 114, 8జిపిఏ ఆపైన సాధించిన విద్యార్థులు 179 ఈ రకంగా చూసినట్లయితే ఫలితాల్లో ప్రతి ఇద్దరిలో ఒకరికి 9 ప్రతి ముగ్గురిలో ఇద్దరికి 8పైన జిపిఏ పాయింట్లు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లా డుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎస్ఎస్‌సి ఫలితాల్లో త్రివేణి అత్యధిక రిజల్ట్ సాధించి ఉత్తమ ఫలితాలలో ముందుంజలో ఉందని దీనికి కృషి చేసిన ఉపాద్యాయుని, ఉపాద్యాయులు ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఆశోక్, క్యాంపస్, ఇంచార్జ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృత్తికే పదవి విరమణ.. వ్యక్తిత్వానికి కాదు



**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**క్రైం ఖమ్మం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
విధి నిర్వహణలో పదవి విరమణ వృత్తికే కాదు వ్యక్తిత్వానికి కాదని ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ కుటుంబాలు సుఖశాంతులతో మంచి జీవితాన్ని ప్రసాదించాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం పోలీస్ కమీషనర్ ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని ఆయన పూలమాలతో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలు చేసి మన్ననలు పొందారని కొనియాడారు. భావి జీవితం ఆరోగ్యంతో గడపాలని శాఖ పరంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను అందుకునే విధంగా తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పైలు ఎండీ సత్తార్, వి.భద్రు,ఏఎస్పైలు ఆర్.శౌరి, డి.వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బి.సీతారామరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి నరేష్‌కుమార్, ఏఆర్ ఏసిపి సుశీల్‌సింగ్, ఆర్ఐ రామరాజు, పోలీస్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో హార్వెస్ట్‌కు అద్భుతమైన ఫలితాలు

**ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు నేడు విడుదల చేసిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గానూ తమ విద్యార్థినీ, విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాల్లో వందశాతం(10పాయింట్లు) 8 మంది సాధించారన్నారు. అదే విధంగా 9 మంది విద్యార్థినీ, విద్యార్థులు 9.8 పాయింట్లు, 11 మంది విద్యార్థినీ విద్యార్థులు 9.7పాయింట్లు, 10మంది విద్యార్థినీ విద్యార్థులు 9.5పాయింట్లు, 5గురు విద్యార్థినీ, విద్యార్థులు 9.3పాయింట్లు, 10 మంది విద్యార్థినీ, విద్యార్థులు 9.2పాయింట్లు, 12మంది 9పాయింట్లు సాధించినట్లు వారు వివరించారు. సబ్జెక్టుల



వారీగా తెలుగులో 51 మంది 10కి 10పాయింట్లు, హిందీలో 25మందికి 10కి 10పాయింట్లు, ఇంగ్లీషులో 54మందికి 10కి 10పాయింట్లు, గణితంలో 39మందికి 10కి 10పాయింట్లు, సైన్స్‌లో 27మందికి 10కి 10పాయింట్లు, సోషల్‌లో 74మందికి 10కి 10పాయింట్లు సాధించినట్లు వారు వివరించారు. హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి గార్లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## ఎస్ఎస్‌సి ఫలితాలలో సర్వజ్ఞ ప్రభంజనం




**ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
నేడు విడుదలైన పదవతరగతి ఫలితాలలో విడిఓస్ కాలనీ, ఖమ్మంలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అద్వితీయ ప్రతిభ కనబరిచారు. ఉన్న అతి కొద్ది మంది విద్యార్థులలో పాఠశాల విద్యార్థిని, శ్రీరామ్ ప్రీతిక 10కి 10పాయింట్లు, మోతుకూరి మన్విత9.8, ఇందుమతి 9.7, లక్ష్మీసాహితి 9.7, వెంకట్ అక్షయ్ 9.3, తహురానూర్ 9.2, రుద్ర తేజ 9.0 పాయింట్లు పాఠశాల విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణతను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.నీలిమ విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు అందించిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ విద్యార్థుల ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కోసం పాఠశాలకు ప్రాధాన్యతనిస్తూనే సహ పాఠ్య పాఠ్యేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధతో అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. అందువల్లే తమ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేత సిబ్బంది అభినందించారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**



## రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల విజయకేతనం

**విద్యావిభాగం, ఏప్రిల్30, ప్రభాతవార్త:**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 2023-24 సంవత్సరానికి గాను ఎస్ఎస్‌సి ఫలితాలలో విద్యార్థులు అత్యుద్భుత ప్రతిభను కనబరిచి ఎక్కువ 10జి.పిలతో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తాచాటారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ కాలనీ యందు ఎస్ఎస్‌సి ఫలితాలలో విదార్థుల అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. బి.అక్షిత, ఎ.హర్షిత, సిహెచ్ హిమజ, పి.అనిరుద్ వర్మ, యస్.శ్రీనందిని, వై.శ్రీరాంలు 10జిపిఎలు సాధించారు. ఎనిమిది మందికి పైగా 9.8 జిపిఎలు పదహారు మందికి పైగా 9.7జిపిఎలు,50మంది 9.0 జిపిఎలతో పాటు అత్యుత్తమ ఉత్తీర్ణత మంచి జిపిఎలను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించి ఆశీర్వదించడం జరిగింది. అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10జిపిఎలు సాధించి ఉత్తీర్ణులైన విద్యార్థులందరినిఅభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యం.ప్రసన్నరావు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివికమార్కకి వినతి పత్రం సమర్పించిన పిడిఎస్‌యు నేతలు**

**కార్పొరేషన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్శిటీ నెలకొల్పాలని కోరుతూ సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి పిడిఎస్‌యు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని ఉన్నత విద్యను అభివృద్ధి పరచాలని భట్టి విక్రమార్కను కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు నెంబర్ తక్షణమే విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలను, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో రెజోనెన్సు ఇన్ఫో పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**
నగరంలోని విడిఓస్ కాలనీలో గల రెజోనెన్సు పాఠశాలలలో మంగళవారం ప్రకటించిన పదవతరగతి ఫలితాలలో రెజోనెన్సు ఇన్ఫో పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించి గ్రేడ్స్ ప్రభంజనాన్ని




సృష్టించారు. 10కి10లో ముగ్గురు విద్యార్థులు, 9.8లో 11 మంది విద్యార్థులు, 9.7లో 7గురు విద్యార్థులు, 9.5లో 5గురు విద్యార్థులు విజయం సాధించారు. 9ఆపైన 45 మంది విద్యార్థులు విజయం సాధించగా రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్స్ నీలిమ ఆర్.వి.నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు విద్యార్థులను అభినందించి అతి తక్కువ మంది విద్యార్థులతో మంచి ఫలితాలు సాధించామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.




# కోల్ సరఫరా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి

## మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 :** కోల్ సరఫరా సకాలంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే యంత్రాల లోపాలను కనిపెట్టి వెంటనే మరమ్మత్తులు చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత ఏరియా అధికారులతో కలిసి పీకేఓసీ-4 గనిని సందర్శించి వ్యూపాయింట్ ద్వారా క్వారీలో బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పనితీరును పరిశీలించారు. ఆతర్వాత కేసీహెచ్‌పీని సందర్శించి బొగ్గు సరఫరాను పరిశీలించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా బొగ్గు సరఫరా చేయాలని అన్నారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ఓసీ క్వారీల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఇప్పటి నుంచే పంపులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎండ తీవ్రత వలన కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏరియా జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టోర్ ఇన్వెంటరీ మెటీరియల్ తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మేరకు మాత్రమే సమకూర్చుకోవాలన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లకు అవసరమైన మెటీరియల్‌ను త్వరగా పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ డైరెక్టర్(ఈఅండ్ఎం) కేవీ.రావు, ఏరియా అధికారులు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, నర్సి రెడ్డి, ఎస్.రమేష్, వీరభద్రుడు, రవీందర్, శ్రీనివాస్, మదన్‌నాయక్, అబ్దుల్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# ఈనెల 3న హోమ్ ఓటింగ్

## పినపాక ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 :**

ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో దివ్యాంగులు, 85సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈ నెల 3న హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు పినపాక నియోజకవర్గ ఏఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని 7మండలాల్లో 45మంది 85సంవత్సరాలకు పైబడినవారు, 78మంది దివ్యాంగులు హోమ్ ఓటింగ్‌కోసం ధరఖాస్తు చేసుకున్నారన్నారు.

ఈ వివరాలు రూట్ మ్యాప్ ద్వారా పోలింగ్ సిబ్బంది, హోమ్ ఓటింగ్‌లో పాల్గొనే ఓటరు, సంబంధిత పార్టీలు, పోటీచేసే అభ్యర్థులకు తెలియజేసినట్లు తెలిపారు.

# సింగరేణి హెల్త్‌క్యాంప్



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వైద్యవిభాగం, సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని సాంబాయిగూడెం గ్రామంలో మంగళవారం హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ సులోచన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రూపాశ్రీ, శ్రీకాంత్, మరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 :**

మణుగూరు మండల కేంద్రంలోని పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందుగల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి. సత్యనారాయణ రావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత

**కరకగూడెం,ప్రభాతవార్త:**

కరకగూడెం మండలంలోని 3 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు 1 గిరిజన ఆశ్రమపాఠశాల 1 కేజీబీవీ కలుపుకుని మొత్తం 5 పాఠశాలలు,88 విద్యార్థులు పరీక్షలుకు హాజరుకాగా 88 మంది కి 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మండలంలో పాఠశాలలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణకు కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల ఎస్ఎంసీ కమిటీతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ఎక్సలెంట్ విద్యార్థుల విజయభేరి

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఏడుగురికి 10/10 జీపీఏ పాయింట్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30 :**

పినపాక నియోజకవర్గంలోని ఎక్సలెంట్ విద్యాసంస్థల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఎస్ఎస్‌సీ-2024 ఫలితాల్లో విజయభేరి మోగించారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక(ఏడూళ్లబయ్యారం)లోని ఎక్సలెంట్ స్కూల్స్ విద్యార్థులు ఏడుగురు 10/10 జీపీఏ పాయింట్లు సాధించారు. సాయిఅక్షిత్, పవిత్ర, హన్సిక, షాహేస్తా, సుశాంత్, శ్రీలేఖ, స్ఫూర్తిలు 10/10 జీపీఏ సాధించినట్లు ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్‌షరీఫ్ తెలిపారు. అదేవిధంగా 11మంది విద్యార్థులకు 9.8, 16మందికి 9.5, 13మందికి 9.3, 11మందికి 9.2, 14మందికి 9.0, 86మంది విద్యార్థులకు 9కిపైగా జీపీఏ పాయింట్‌లు సాధించినట్లు ఆయన తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు స్కూల్ యాజమాన్యం విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్‌ఆఫ్‌స్కూల్స్ కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకూబ్, జానీమియాఖాన్, నరేందర్, సురేష్, లెనిన్, నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో ఎక్సలెంట్ బాషా హైస్కూల్ ప్రభంజనం

**పినపాక, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం విడుదల అయిన ఫలితాల్లో ఏడూళ్లబయ్యారం క్రాస్ రోడ్డులో గల ఎక్సలెంట్ భాషా హైస్కూల్ విజయభేరి మోగించింది. ఈ పాఠశాలలో జిపిఏ గ్రేడ్ 10 పాయింట్లు సాధించిన విద్యార్థులు ఏడుగురు ఉన్నారు. వారిలో సాయి అక్షిత్, పవిత్ర, హన్సిక, సాయిస్థా, సుశాంత్, శ్రీలేఖ, స్ఫూర్తి ఉన్నారు. అదేవిదంగా 9.8 వచ్చిన వారు ఆరుగురు. 9.7 వచ్చిన వారు నలుగురు, 9.5 ఇద్దరు, 9.3 వచ్చిన వారు ఐదుగురు, 9.2 వచ్చిన వారు ఐదుగురు, 9.0 వచ్చిన వారు ఇద్దరు మొత్తం మీద 9 పైగా గ్రేడ్ సాధించిన విద్యార్థులు 31 మంది ఉన్నారు. పది పరీక్షలకు హాజరైన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణ సాధించారు. మారుమూల ఏజన్సీ ప్రాంతంలో విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను ఎక్సలెంట్ బాషా హైస్కూల్ అందించినందుకు అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకూబ్ జానిమియా ఖాన్, నరేందర్, ప్రిన్సిపాల్ సురేష్, లెనిన్, నర్సా రెడ్డి పాల్గొన్నారు.

# బయట వడగాలి.. ఇంట్లో ఉక్కపోత..

## ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు..

## ఉదయం 9 నుంచే భానుడి ప్రతాపం

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దంటున్న వైద్యులు..

**కరకగూడెం,ప్రభాతవార్త:**

బయట వడగాలి,ఇంట్లో ఉక్కపోత ఇదీ ప్రస్తుత పరిస్థితి.దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఉదయం 9 నుంచే ఎండ మండిపోతుంది.ఈ ఎండలకు అత్యవసరమైతే తప్పా ఇంట్లో నుంచి బయటకు వెళ్లకూడదని వైద్యులు సూచిస్తున్నారు.గత రెండు రోజుల నుంచి విపరీతమైన వడగాల్పులు 45 డిగ్రీలు,ఆపై ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రాగల ఐదురోజులు భానుడి ప్రతాపం మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఉదయం 11 గంటలలోపే పనులు ముగించుకోవాలని సాధ్యమైనంత వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తప్పని సరిఅయితే తలపాక, తాగునీరు, తప్పకుండా వెంట ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మండే ఎండలు, వీచే వడగాల్పులను తట్టుకుని నిలబడేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మద్యం, వేపుడు పదార్థాలు, మాంసాహారంకు దూరంగా ఉండాలని వైద్యుల సలహా. ఒకవేళ ఏదైనా అనారోగ్యంగా ఉండి తీవ్రమై



తలనొప్పి వాంతులు,విరోచనాలు,కళ్లు తిరగటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు.పాఠశాలలకు సెలవులు ఉండడంతో ఎండ వేడికి తట్టుకోక పోవడంతోపాటు, సరదా కోసం చెరువుల్లో,కుంటల్లో, బావుల్లో విద్యార్థులు ఈతకు వెళ్లే అవకాశం ఉంది,ఈత రాక నీటమునిగి చిన్నారులు మృత్యువాతపడిన ఘటనలు ఉన్నాయి.కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కరకగూడెం ఎస్సై ఏ రాజేందర్ ప్రజలకు సూచిస్తున్నారు..

# ఇల్లెందు మండలంలో 81 శాతం ఉత్తీర్ణత

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాలలో ఇల్లెందు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు కలిపి 81.58శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో పిల్లి సాధించినట్లు ప్రిన్సిపల్ అరుణకుమారి తెలిపారు. అత్యుత్తమ ఉత్తీర్ణతతో పాటుగా అత్యధిగ గ్రేడు పాయింట్లు బి.సాయి రజని 9.7, బి.శ్రావణి 9.5, టి.వెన్నెల 9.5, అంజలి 9.2, సీహెచ్.తారాకేశ్వరి, జి.మమత, పి.సంజన 9 సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. పాఠశాల నుంచి 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించి 100శాతం ఫలితాలను సాధించి సత్తాచాటినట్లు పేర్కొన్నారు. ఉత్తమ



శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో ఇల్లెందు మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలల నుంచి 801 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 602 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 75.16 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 12 ప్రయివేటు పాఠశాలల నుంచి 371 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 348 మంది విద్యార్థులు పాస్ అయ్యారని పేర్కొన్నారు. మొత్తం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి 1172 మందికి గాను 950 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండలంలో 81.058శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

***–పదిలో సత్తాచాటిన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాలలో ఇల్లెందుకు చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం విడుదలైన పది పరీక్షా ఫలితాలలో పాఠశాల నుంచి 83 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 98.8 శాతం ఉత్తీర్ణతను గ్రేడ్ పాయింట్లను సాధించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ప్రయివేటుకు ధీటుగా నిలుస్తున్నారని అన్నారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

***–ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 91శాతం ఉత్తీర్ణత***

ఇల్లెందు పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, స్కూల్స్ నుంచి మొత్తం 527 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవ్వగా 481 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 91శాతంతో సత్తా చాటారని ఏటీడబ్ల్యూవో రూపాదేవి తెలిపారు. 8 ఇనిస్టిట్యూషన్స్‌లో 100శాతం ఫలితాలను సాధించినట్లు తెలిపారు. మమకన్ను, శంబునిగూడెం, ఎస్టీజీహెచ్, ఎస్టీబీహెచ్ గుండాల, గంగారం, ఎస్టీబీహెచ్ ఇల్లెందు, అనంతోగు, మర్కోడు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

***–మైనార్టీ గురుకుల పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత***

పదో తరగతి ఫలితాలలో ఇల్లెందుకు చెందిన మైనార్టీ గురుకుల పాఠశాల 100%ఫలితాలను ఫలితాలతో పాటు షేక్ తాజ్‌కమల్ 9.0, ఆకాశ్ 9.0 జీపీఏతో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, రీజినల్ లెవల్ కోర్డినేటర్ అరుణకుమారి, విజిలెన్స్ అధికారులు, జిల్లా కోఆర్డినేటర్ అఫ్రోజ్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

***–పదిలో మార్గదర్శిని విద్యార్థుల ప్రతిభ***

2024 పదో తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణానికి చెందిన మార్గదర్శిని విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన ఏ.అభిజ్ఞ 9.8, ఎం.సిద్దార్థ 9.7, పి.గంగోత్రి 9.5, ఏ.నందిత్ చక్రవర్తి 9.3, వి.చరణ్ సాయి 9.3, ఏ.నాగసాయి గణరోహిత్ 9.2, కె.లక్ష్మినీరజ్, యశ్వంత్, నిఖిల్ ప్రజాపత్, ఎస్.సంజన, సుమ హర్షిత, తిలక్‌నాయక్, కె.సాయిచంద్, డి.లహరిక 9.0 అత్యధిక గ్రేడ్‌పాయింట్లను సాధించి అగ్రగామిగా నిలిచారు. అత్యుత్తమ ఫలితాలను, గ్రేడ్‌పాయింట్లను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ అభినందించారు.

## సాంజితకు డాక్టరేట్

గుండాల, ప్రభాతవార్త:



భాద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం మామకన్ను ఏకలవ్య పాఠశాలకు చెందిన సంగీత ఉపాధ్యాయురాలు సాంజితకు సంస్కృత సాహితి గానసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం డాక్టరేట్ పట్టా పొందిన ఉపాధ్యాయురాలు సాంజితను పాఠశాల ప్రిన్సిపల్ సీమల సంధ్యారాణి ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలికి డాక్టరేట్ పట్టా రావడం సంతోషంగా ఉందన్నారు. డాక్టరేట్ పట్టానే కాకుండా 2023 సెప్టెంబర్‌లో కాకతీయ మహానంది పుస్కారం, ఈ ఏడాది జనవరిలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్‌రాకార్డు, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఉత్తమ పురస్కారం అందుకుందని తెలిపారు. సాంజిత ఈ ఎమ్మార్‌యస్ సొసైటీకి ఉన్నతమైన సేవలు అందిస్తూ మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలు సాంజిత విజయానికి సహకరిస్తున్న భర్త కొమరం సత్యనారాయణకు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతలను తెలియజేశారు.

## పశువైద్యకేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారి

గుండాల, ప్రభాతవార్త:

గుండాల ప్రాథమిక పశువైద్యకేంద్రంను జిల్లా డీవీఏహెచ్‌వో అధికారి డాక్టర్ పురేందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా అధికారితో పాటు మండల అధికారి డార్టర్ బి.రాజేశ్ పశువైద్యకేంద్రంనకు చెందిన వైద్యుని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులకు వచ్చే దొబ్బ వాపు, జబ్బవాపు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులకు వేసవిలో పశువులను మేపే పలు యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించాలని, సదస్సులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బి.హరికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కవిత



ఇల్లందు,అర్బన్,ఏప్రిల్‌ప్రబాతవార్త30:

గత పదేళ్లలో బిఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని మహబుబాద్ పార్లమెంట్ అభ్యర్ధిగాబిఆర్‌ఎస్ తరుపున పోటీ చేస్తున్న మాలోత్ కవిత కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళవారం కరెంటాఫీసు వద్ద ఉన్న బాలాజీ ఫంక్షన్



హాల్ నందు నిర్వహించినబిఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ,అసెంబ్లి ఎన్నికల్లో అనేక మోసపూరిత వాగ్ధానలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండ మోసం చేసిందన్నారు.నేడు మరోసారి మోసం చేసేందుకు ప్రజల వద్దకు వచ్చిందన్నారు.బిజేపి తోఅంతరగతంగ ఒప్పందం చేసుకోని ప్రజల ముందు ఒకరిని ఒకరు తిట్టుకుంటు నాటకాలు అడుతున్నరన్నారు.ఇదిఇలా ఉండగ నేడు మహబుబాద్‌లో పార్లమెంట్ పరిధిలో కేసీఆర్ రోడ్ షో కార్యక్రమం కలదు ఈ కార్యాక్రమాన్ని విజయవంత చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలోమాజీ ఎమ్మెల్యే హరిప్రియ,దిండిగాల రాజేందర్,రంగనాథ్, సిలివేరి సత్యనారయణ, లలితశారద,పద్మావతి,ధనలక్ష్మి తరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తి



ఇల్లెందు, ప్రభాతవార్త:

ఇల్లెందు సబ్‌జైలును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి మంగళవారం సందరద్శించారు. ఆమె జైలులో ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అనే విషయంపై నేరుగా ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీలీగల్ ఎడిడెడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. అనంతరం జైలు రికార్డులను పరిశీలించి జైలులో ఖైదీలకు అందిస్తున్న మౌళిక సదుపాయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరెండెంట్ ఎన్.చంద్రశేఖర్, హెడ్ వార్డున్ సిహెచ్.భుజరంగరాజు, సబ్‌జైల్ సిబ్బంది శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపాను గద్దెదించడమే లక్ష్యంగా ఓటు వేద్దాం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

మతోన్మాద భాజపాను గద్దెదించడమే లక్ష్యంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి ఓడిద్దామని సిపిఎం సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఏజె.రమేశ్ అన్నారు. మంగళవారం ఏలూరి భవన్‌లో ఏర్పాటైన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 138వ మేడే వేడుకలను స్ఫూర్తిగా తీసుకుని కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న భాజపాను ఓడించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భాజపాను ఓడించేందుకే రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో సిపిఎం భువనగిరిలో పోటి చేస్తుందని మిగతా 16 స్థానాల్లో ఇండియా కూటమికి పొత్తులో బాగంగా కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాను ఓడించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. మేడే వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నభి, సభ్యులు ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, మాదారపు వెంకటేశ్వర్లు, ఖాదర్, లక్ష్మి, సర్వాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

గుండాల, ప్రభాతవార్త:



రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ చంద్రభాను అన్నారు. మంగళవారం గుండాల మండలంలోని రోళ్లగడ్డ, నర్సాపురం తండాలను సిఐ.రవిందర్, యస్ఐ రాజశేఖర్‌తో కలసి సందర్శించారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగంచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికలలో ఎటువంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా కేంద్రబలగాలతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ప్రలోభాలకు గురవ్వకుండా తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలని తెలిపారు.

# పామాయిల్ బోర్డు తెప్పించే బాధ్యత నాది:బిజెపి అభ్యర్థి తాండ్ర

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* పామాయిల్ రైతుల చిరకాల కోరిక పామాయిల్ బోర్డు తెప్పించే బాధ్యత నాది అని ఖమ్మం భారతీయ జనతా పార్టీ ఎంపి అభ్యర్థి తాండ్ర వినోదరావు స్పష్టం చేశారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం అని అన్నారు. విద్య, వైద్యం ఉపాధి కల్పించడంలో గత పాలకులు విఫలం చెందారని అన్నారు. స్థానికంగా కూడా ఎటువంటి



అభివృద్ధి జరగలేదన్నారు. తనను గెలిపిస్తే విద్య, వైద్య, వ్యవసాయం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. పెన్షన్ రాని అవ్వా, తాతలు నిరుత్సాహ పడవద్దని అశ్వారావుపేటలో ఎలాంటి గిడ్డంగులు కాని, పరిశ్రమలు కాని వచ్చినా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు తీసుకువచ్చాయా అని ప్రశ్నించారు. కమలం గుర్తుకు ఓటు వేస్తే నేరుగా ఢిల్లీ నుండే మోడీ ద్వారా పథకాలను తీసుకువచ్చి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తానని అన్నారు. నరేంద్ర మోడీ హాట్రిక్ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని నన్ను మీరు ఇక్కడ గెలిపిస్తే మోడీని గెలిపించినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్, జల్లిపల్లి అరవింద్, ఎస్‌విటి కొండ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఆదరించండి - అభివృద్ధి చేస్తా :తాండ్ర



*అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

స్థానికుడినైన నన్ను ఆదరించి పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ప్రజలను అభ్యర్థించారు. మంగళవారం మండల కేంద్ర ంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలోఆయన మాట్లాడుతూ నేను స్థానికుడినని, తనకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాలను అభివృద్ధి చేస్తానని, గత పది సంవత్సరాలుగా భారతదేశం అభివృద్ధిపథంలో దూసుకు పోతుందని, ప్రధాని మోడీ కోవిడ్ సమయంలో దేశంలోని ప్రజలందరికీ ఉచితంగా టీకాలు వేసి కాపాడారని గుర్తు చేశారు. అంతే కాకుండా కరోనా కష్టసమయంలో ఉచితంగా డబ్బులు పంపిణీ చేయటంతో పాటు రేషన్ బియ్యాన్ని ఇప్పటికీ ఉచితంగానే అందిస్తున్నారన్నారు. స్థానికసమస్యలపై అవగాహన ఉన్న స్థానిక నాయకుడిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్రంలో మూడవసారిబిజేపి అధికారంలో ఉండాలంటే పార్లమెంటు అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు ఈదూరి దేవీ బాలకిరణ్ శర్మ, మాజీ మంత్రి విజయ రామారావు, నాయకులు జటంగి కృష్ణ, జుబ్బూరురమేష్, నాగళ్ళ నర్సింహారావు, బాల వెంకటరెడ్డి, మహిళానాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అలరించిన అఖండ హరినామ సంకీర్తన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తిరుమల తిరుపతి దేవస్థానంలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మాచార్య కార్మిక ఆధ్యాత్మిక కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలంకు చెందిన స్వరరాగ సుధ భజన మండలి సభ్యులు, లక్ష్మీనగరం కళాకారులచే తిరుమల తిరుపతిలో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తన పలువురు భక్తులను అలరించింది. ఈ కళాకారులు తిరుమల తిరుపతి దేవస్థానంలో మంగళవారం హరినామ సంకీర్తన, శ్రీరామ రక్షాస్త్రోత్రం, హనుమాన్‌చాలీసా పారాయణం 11 పర్యాలు, గోవిందనామాల భజన కార్యక్రమం నిర్వహించారు. వీరి భజనలు పలువురు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కళాకారులు భజన బృందం సభ్యులు 12 పర్యాయాలు అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. టీటీడీ ఆహ్వానం మేరకు పాల్గొన్న కళాకారులకు టీటీడీ అధికారులు సుపదం మార్గం ద్వారా స్వామి వారి దర్శనం, ఉచిత వసతి, రవాణా చార్జీలను కల్పించారు. ఈ భజన బృందం సభ్యులు ఉమ్మడి రాష్ట్రంలో అనేక దేవాలయాల్లో హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనడం జన్మధన్యమైందని, భజన బృంద సభ్యులు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరరాగ సుధ భజన మండలి అధ్యక్షురాలు జవ్వాది వరలక్ష్మి, సునీత, వాదం మణి, లంకా మాధవి, అరుణ, రామలక్ష్మి, సుశీల, బేబి, కమల, తదితర భజన బృంద సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో 99.72 శాతం ఉత్తీర్ణత

### 15 పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు

*దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మంగళవారం విడుదల కాబడిన టెన్త్ పరీక్షా పలితాలలో దమ్మపేట మండలంలో ఉత్తమ పలితాలు దక్కాయి. మండలంలో మొత్తం 17 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు గాను 723 మంది విద్యార్థులకు గాను 721 మంది విద్యార్థులు పాస్ కాగా 99.72శాతం ఉత్తీర్ణత శాతం నమోదు కాబడింది. ఇందులో 15 పాఠశాలల్లో 100శాతం ఫలితాలు నమోదు కావడం గమనార్హం. తెలుగు మీడియంలో 418 మంది విద్యార్థులకు గాను 416 మంది విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియంలో 305 మంది విద్యార్థులకు గాను 305 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఇక మండల టాపర్‌గా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సూరన్ సోఫియా 9.8 గ్రేడ్ పాయింట్‌లు, నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి సుభాష్ కుమార్ 9.8 గ్రేడ్ పాయింట్‌లు సాధించారు.

## పది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన యార్లగడ్డ

*దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిపిఐ దమ్మపేట మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ తెలిపారు. సమాజానికి అభివృద్ధికి ఉపయోగ పడేలా చదవాలని ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని దేశ భవిష్యత్ ఈ నాటి విద్యార్థులపై ఆధార పడి ఉందని అన్నారు. చక్కని ఫలితాలు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పేటలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్




*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం సాయంత్రి పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పాల్వంచ డిఎస్పీ ఆధ్వర్యంలో సర్కిల్ పోలీస్ సిబ్బంది ప్రధాన వీధుల గుండా కవాతు జరిపారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో నలుగురికి 10బై 10 జిపిఎ మార్కులు

*అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మంగళవారం విడుదల కాబడన టెన్త్ ఫలితాల్లో మండలంలోని నలుగురు విద్యార్థులకు 10/10 మార్కులు వచ్చాయి. అశ్వారావుపేట మండలంలో మొత్తం 20 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 641 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులో 581 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగింది. దీంతో 86.9శాతం ఉత్తీర్ణత నమోదు కాబడింది. మొత్తం 8 పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు నమోదు అయ్యాయి. ఇక నలుగురికి 10/10 జిపిఎ మార్కులు రాగా అందులో మండలంలోని భీమునిగూడెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలకు చెందిన కె జ్యోతి చందు, శ్రీ గౌతమి స్కూల్‌కు చెందిన మానేపల్లి ప్రీతిక ప్రిన్సెస్, సూర్య స్కూల్‌కు చెందిన ఎస్‌కె షీమా కౌషక్, జవహర్ విద్యాలయంకు చెందిన కె పల్లవిలు ఉన్నారు. ఇదిలా ఉండగా గత మూడు సంవత్సరాలుగా స్థానిక మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధిస్తూ వస్తున్నారు. 39 మందికి 39 మంది పాస్ కాబడ్డారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. వీరిలో అత్యధిక జిపిఎ 9.8 సిహెచ లిఖిత, 9.5 ఎండి తమన్నా, 9.0 ఎండి అబిద సాధించారని తెలిపారు.

## లయన్స్‌క్లబ్ వితరణ



*దమ్మపేట రూరల్ ,ఏప్రియల్30 ప్రభాతవార్త :*

లయన్స్‌క్లబ్ ఆఫ్ అశ్వారావుపేట వారి పరిదిలో దమ్మపేట మండల కేంద్రంలో మంగళవారం చిరు వ్యాపారులకు చలువనీడనిచ్చే గొడుగులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు దారా మల్లికార్జునరావు, అత్యం వెంకటేశ్వరరావు లు ఈ పంపిణీ కార్యక్రమంలో భాగస్వాముల య్యారు. స్థానికంగా ఉన్న గంగాధర కుమారి మండుటెండలో నడిరోడ్డు ప్రక్కన కుండలు విక్రయిస్తూ ఉండటాన్ని చూసి లయన్స్ క్లబ్ సభ్యులు చలించిపోయారని, అందుకే తమ వంతు సహాయంగా నీడను ఇచ్చే పెద్దగొడుగులను పలువురికి అందించినట్లు వారు తెలిపారు. రోడ్డు ప్రక్కన చిరువ్యాపారాలు చేసుకునే నిరుపేదలకు ఈ విధంగా తమవంతు సహకారాన్ని అందిస్తున్నందులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి అయ్యప్పస్వామి వార్షికోత్సవాలు

*దమ్మపేట రూరల్ ,ఏప్రియల్30 ప్రభాతవార్త :*

మందలపల్లి,దమ్మపేట గ్రామాల మధ్యలో స్థానికంగా ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో నేటి నుండి వార్షికోత్సవ సంబురాలు జరుపనున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు మంగళవారం తెలిపారు. మూడురోజులపాటు నిర్వహించే ఈ వార్షికోత్స వాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించి ,తీర్ధ ప్రసాదములు స్వీకరించాలని కోరారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు , హోమాలు నిర్వహిస్తున్నామన్నారు. మూడవ తేదీన ఉదయం మహాపడిపూజ అనంతరం మధ్యాహ్నం మహాఅన్నసంతర్పణతో వార్షికోత్స వాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమాలలో అయ్యప్ప స్వామి భక్తులు , దీక్షాదారులు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బిసి గురుకులంలో వందశాతం ఫలితాలు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మంగళవారం విడుదల కాబడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో



అశ్వారావుపేట బిసి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు 44 మందికి 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100శాతం ఫలితాలను సాధించారు. అలాగే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు 9.9, 9.5, 9.2, 9.2, 9.2 గ్రేడ్ పాయింట్‌లు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె మంజుల, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఆర్ రాము, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి 100శాతం పలితాలను సాధించారని ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

**- ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రథమ స్థానం**

**- ఆరు పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత**

*కారేపలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*



సింగరేణి మండలంలో మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో 93.5 శాతం తిన్నత సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయతను ఎగరవేశారు ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 539 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 504 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సింగరేణి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాలకు చెందిన జూపల్లి సుప్రజ 10 గ్రేడ్ పాయింట్లు సాధించి మండల వ్యాప్తంగా అని పాఠశాలలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కాగా ఆదర్శ పాఠశాలలో అత్యధికంగా 22 మంది విద్యార్థులకు 9 కి పైగా గ్రేడ్ పాయింట్లు సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో 100 శాతం ఉత్తీర్ణత నమోదయింది. దీంతోపాటుగా ఆదర్శ పాఠశాలలకు చెందిన జె సృజన, స్టెల్లా, సాద్విక్, జి ప్రదీప్ 9.8 గ్రేడ్ పాయింట్లు సాధించగా జి విగ్నేష్, జి నీరజ్ కుమార్, జి నందకిషోర్, పి శ్రీవల్లి, ఏ రక్షిత, బి పూజిత, బి హర్షిని 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించారు. కాగా మండల పరిధిలోని కోమట్ల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జే వినయ్ కుమార్ 9.8, గేటుకారేపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి తేజవత్ ధనలక్ష్మి 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించారు. మండలంలోని విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల, ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, బాజుమల్లాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల గాంధినగర్ గురుకుల బాలుర ఆశ్రమ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత ఫలీతాలు సాధించగా ప్రైవేటు పాఠశాలల్లో సింగరేణి గ్రామంలోని నిర్మల హైస్కూల్ విద్యార్థి యు ప్రసన్న 9.7 మాదారం గ్రామంలోని జేడిఏవి పాఠశాల విద్యార్థి దారావత్ వేణుగోపాల్ 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించారు. కారేపల్లి లో గల మైనార్టీ గురుకుల పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు 61 మంది విద్యార్థులలో 61 మంది ఉత్తీర్ణత సాధించగా బి ఉష 9.3 ఎస్కే హసీనా 9.2 ఎస్ ఉదయ శ్రీ ఎస్ కే. తస్వీర్ 9.2 జిపి ఏ సాధించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యా యులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మోడల్ స్కూల్స్ విద్యార్థుల విజయకేతనం



*కారేపల్లి,ఏప్రిల్ 30,, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి లో గల మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మూడు శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారు ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఫలితాలలో పాఠశాలలో 97 మంది విద్యారులు పరీక్షలకు హాజరు కాగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు కారేపల్లి కి చెందిన కవల విద్యార్థినులు జె సుప్రజ పది జీపీఏ మార్కులు సాధించగా జె సృజన 9.8 జీపీఏ సాధించారు అదేవిధంగా పాఠశాలకు చెందిన ప్రదీప్ స్టెల్లా సాత్విక్ 9.8 జీపీఎస్ సాధించారు 9 22 మంది విద్యార్థులు 9 జీపీఏ పైగా సాధించారు విశేషం మోడల్స్ స్కూలు ప్రిన్సిపాల్ అత్తర్ మెహమూద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినికి 10 బై 10 రావడంతో పాటు 22 మంది విద్యార్థులకు 9 కి పైగా జిపిఎస్ సాధించడం పట్ల విద్యార్థులను అభినందించారు ఉత్తమ ఫలితాల సాధనలో నిరంతరం విద్యార్థుల వెంట ఉంటూ ప్రోత్సహించిన ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పది ఫలితాలలో ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లి ప్రభంజనం




*కారేపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల రేలకాయలపల్లి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు డిప్యూటి వార్డెన్ బి వీరన్న ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. 20 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులతో ఉత్తీర్ణత సాధించారు. ఆశ్రమ పాఠశాల రేలకాయలపల్లి నూరు శాతం ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ సిబ్బందికి డి డి యన్, విజయలక్ష్మి, ఏటీడీవో జహీరుద్దిన్, ఏ.సి.యమ్.ఓ డి నాగేశ్వర రావు అభినందించారు నూరు శాతం ఫలితాలు సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. 9.0 జిపిఏ గ్రేడ్ సాధించిన బాణోత్ రాజేష్ కు అభినందనలు తెలియజేశారు. నూరు శాతం ఫలితాల సాధనలో మా పాఠశాలకు వెన్నుదన్నుగా ఉంటూ మాకు తగు సూచనలు ఇస్తూ మాకు సపోర్ట్ చేసినటువంటి మా గిరిజన సంక్షేమ అధికారి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రదీప్ జైన్, జిల్లా అధికారి డిప్యూటీ డైరెక్టర్ యన్. విజయలక్ష్మి, మండల విద్యాధికారి జయరాజ్. ఏటిడిఓ జహీరుద్దీన్ ఏ.సి.యం.ఓ డి. నాగేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూరు శాతం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా సురేందర్ మనియార్

*కారేపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా కారేపల్లికి చెందిన ప్రముఖ వ్యారపారి సురేందర్మనియర్ నియమి తులైనారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షలు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదిగా అందుకున్నారు. కారేపల్లికి చెందిన సురేందర్ మనియార్ చేతుల మీదిగా అందుకున్నారు.మనియార్ కుటుంబం కాంగ్రెస్ కావటంతో పార్టీ కార్యక్రమాలో మనియార్ చురుకుగా పాల్గంటున్నారు. మనియార్ సేవలను గుర్తించిన ఎమ్మెల్యే వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు నియమించటానికి సిపార్స్ చేసారు. తనను జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా నియమించటం పట్ల మనియార్ రేవంత్రెడ్డి, రాందాస్నాయక్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్కు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల టిడిపి కమిటీ యథావిదంగానే కొనసాగుతుంది



*కారేపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

సింగరేణి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా తానే ఉన్నానని, కమిటీ యధావిదంగానే కోనసాగుతుందని సింగరేణి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోలూరు రామారావు అన్నారు. మంగళవారం సింగరేణి గ్రామంలో మండల కమిటీ నాయకులు విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పొలూరి రామారావు మాట్లాడుతూ ఇటీవల కొంతమంది తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షడిగా చేప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఇది సమంజసం కాదన్నారు. ఇప్పటికీ కమిటీ యధాతథంగానే కొనసాగుతుందని పేర్కొన్నారు. దీనిపై విలేకరులు ప్రశ్నించగా, జిల్లా అధ్యక్షులు రామనాథం, వైరా నియోజకవర్గ బాధ్యులు చలపతి లతో చరవాణిలో మాట్లాడించారు. ఏళ్ల తరబడి పార్టీలో పనిచేస్తూన్నామని ఇప్పటి వరకు ఎటువంటి మచ్చలేదన్నారు. పార్టీ అభివృద్ధి ధ్యేయంగా జిల్లా నాయకత్వం ఆదేశాలతో నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బోడ మంగీలాల్, రైతు సంఘం అధ్యక్షుడు దూదిపాళ్ల గ్రామ శాఖ, మైనారిటీ సెల్ అధ్యక్షులు యాకూబ్ అలీ, గూగులోత్ హీరాలాల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

*కారేపల్లి,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*



ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం ఎ ా రీ ట నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు, పాత కమలాపురం మాజీ సర్పంచ్ గుగులోత్ పద్మ మంగ్యా నాయక్ దంపతులు అన్నారు. మండల పరిధిలోని కమలాపురంలో మంగళవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే, జిల్లా అభివృద్ధి చెందుతుందని, అందుకే రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు అలుపెరగని సైనికుల్లా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## నూరు శాతం ఫలితాలు సాధించిన శాంతినగర్ ఆశ్రమ పాఠశాల

*కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*



పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడమే కాకుండా ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని రుజువు చేసిన శాంతినగర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పక్ష ఫలితాల్లో నూరు శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించటం విశేషం పదవ తరగతిలో 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 42 మంది ఉత్తీర్ణత సాధించారు కే సంతోష్ అనే విద్యార్థి 8.3 జిపిఏతో ప్రథమ స్థానం పొందారు ప్రధానంగా పాఠశాల లో విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేందుకు వీలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామ నాయక్ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు సిబ్బంది చేస్తున్న కృషి ఫలితంగానే పతి ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు అనడానికి నిదర్శనంగా చెప్పవచ్చు పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పచ్చని గార్డేన్ చూపరులకు విశేషంగా ఆకట్టుకుంటుంది ఈ ఆశ్రమ పాఠశాలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు లకు అణువుగా పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉండటం విశేషం ఐటీడీఏ ద్వారా పాఠశాల అభివృద్ధి పొందకు నిధులు విడుదలైన క్రమంలో వాటిని సరైన రీతిలో వ్యయం చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా గార్డెన్స్ సౌకర్యం కల్పించడం జరిగింది వేసవి కాలంలో సైతం చెట్లకు నీరు అందించడంలో హెచ్ఎం సెలవులు అయినా క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తూ గార్డెన్ పరిరక్షణను పరిశీలించడం గమనార్హం ఈ పాఠశాలకు ప్రత్యేక క్రీడా మైదానం ఉండడంతో ఇటీవల కాలంలో వివిధ పాఠశాలల క్రీడా పోటీలు కూడా నిర్వహించారు ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల పనితీరు పర్యవేక్షణ పరిశీలించిన అధికారులు ఈ ఆశ్రమ పాఠశాలకు ఎన్నో అవార్డులు రివార్డులు అందించారు పది ఫలితాలపై హెచ్ఎం నామా నాయక్ మాట్లాడుతూ మంచి ఫలితాల సాధన మా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి ఉన్నత స్థానం లభించేలా ఉపాధ్యాయ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారన్నారు పరిసరాలు పచ్చదనం ప్రాధాన్యతినిస్తూ మరిన్ని మౌలిక వసతులు లభించేలా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు.

# పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు

## నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన రేజర్ల హైస్కూల్

సత్తుపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

రాష్ట్ర సెకండరీబోర్డు మంగళవారం ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలో 10 జిల్లా పరిషత్ హైస్కూల్స్ ఉండగా రేజర్ల హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి ఆ పాఠశాలపేరు నిలబెట్టారు. మండలంలో హైస్కూల్స్ అన్నింటిలో అత్యధికంగా రేజర్ల పాఠశాల విద్యార్థులు 15 మంది పరీక్షలు రాయగా, 15 మంది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా మైనార్టీ జూనియర్ కళాశాలలో 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 54 మంది పాసై నూటికి నూరు శాతం కళాశాల ఉత్తీర్ణత సాధించింది. మండలంలో సెకండరీ బోర్డు ప్రకటించిన 10 ఫలితాల్లో ఈ దిగువ తెలిపిన హైస్కూల్స్ ఉత్తీర్ణతా శాతాన్ని ఎంఈవో రాములు మంగళవారం పత్రికలకు తెలిపారు. సత్తుపల్లి అయ్యగారిపేట జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు 71 మంది పరీక్షలు



రాయగా, 68 మంది ఉత్తీర్ణత సాధించి 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాకర్లపల్లి హైస్కూల్‌లో 62 మంది పరీక్షలకు హాజరు కాగా, 57 మంది ఉత్తీర్ణత సాధించి 92 శాతం ఈ పాఠశాల ఉత్తీర్ణత సాధించింది. కిష్టారం హైస్కూల్‌లో 48 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 47 మంది పాసై 98 శాతం ఉత్తీర్ణత సాధించింది. సత్తుపల్లి ఎన్టీఆర్ నగర్ హైస్కూల్‌లో 19 మంది పరీక్షుల రాయగా, 18 మంది పాసై 95 శాతం ఈ పాఠశాల ఉతీర్ణత సాధించింది. సధాశివుని పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 24 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 23 మంది పాసై 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. జెడ్పిహెచ్ఎస్ సత్తుపల్లి విద్యార్థులు 32 మంది పరీక్షలు రాయగా, 30 మంది పాసై 94 శాతం ఉతీర్ణత సాధించారు. గంగారం హైస్కూల్‌లో 106 మంది పరీక్షలు రాయగా, 98 మంది పాసై 92 శాతం ఉతీర్ణత సాధించారు. అయ్యగారిపేట ప్రభుత్వ హైస్కూల్‌లో 54 మంది పరీక్షలు రాయగా, 45 మంది పాసై 83 శాతం ఉతీర్ణత సాధించారు.

తుంబూరు హైస్కూల్‌లో 55 మంది పరీక్షలు రాయగా, 53 మంది విద్యార్థులు పాసై 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా పై పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు 2023-24 వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో మండల వ్యాప్తంగా 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రాములు తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను ఉపాధ్యాయులచే ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందని తద్వారా ఈ ఏడాది అన్ని పాఠశాలలో మంచి ఫలితాలు సాధించడం జరిగిందిన ఎంఈఓ రాములు తెలిపారు. ఈ ఫలితాలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా రావడానికి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి ఫలితంగానే ఉత్తీర్ణత సాధించినందుకు వారందరకీ ఎంఈవో అభినందనలు తెలిపారు.

## రామచంద్రాపురంలో తాగునీటి సమస్య పరిష్కారం



తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి త్రాగునీటి సమస్య తలెత్తగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి ప్రత్యేక చొరవ చూపి సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను రామచంద్రాపురంకు పంపించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరగా వెంటనే వారు బోరు చెడిపోయిందని, కొత్త బోరు అమర్చితే సమస్య పరిష్కారమవుతుందని చెప్పగా ఆగమేఘాలపై కొత్త బోరును తీసుకువచ్చి బిగించారు. దీంతో గ్రామంలో సమస్య పరిష్కారమైంది.

## తల్లాడలో కేసీఆర్ రోడ్‌షో



తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావుకు మద్దతుగా పాల్వంచలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు తల్లాడ మీదుగా ఖమ్మం వెళ్ళే రోడ్డు మార్గాన విచ్చేసిన కేసీఆర్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక్క రెండు నిమిషాలైన కేసీఆర్ మాట్లాడుతారని కార్యకర్తలు ఆశపడగా వారి ఆశలు అడియాశలయ్యాయి. నేరుగా బస్సులో అభివాదం చేసుకుంటూ పాల్వంచ వైపు వెళ్ళారు. రోడ్డు షోలు ఎంపి అభ్యర్ధి నామా నాగేశ్వరరావు, దేశపతి శ్రీనివాస్, పల్లా రాజేశ్వరరెడ్డి, బాణోతు మదన్‌లాల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మైనార్టీ గురుకుల బాలికల ప్రభంజనం

రఘునాథపాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

పదవతరగతి పరీక్ష ఫలితాల్లో రఘునాథపాలెం మైనార్టీ పాఠశాలల్లోని బాలికలు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైనా ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన బాలికలు 98.4శాతం ఉత్తిర్ణులై సత్తా చాటారు. వీరిలో పి.మౌనిక 9.8 జిపిఎ, ఎండి.సాదియా తన్వీర్ 9.8జిపిఎ సాధించారు. మొత్తం 62 మంది విద్యార్దులకు గాను 11 మంది బాలికలు 9.0పైచీలకు జిపిఎ సాధించారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ఈ విద్యాలయల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని మున్సిపల్ స్వాతి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను సంస్థ సెక్రటరీ ఆయేషా నబ్రత్‌ఖానం, జిల్లా అధికారులు జనాద్ మహమూది, ఎంజె అరుణకుమారి, జనాబ్ జమిల్ పాషా, సీతారాములు, ఎండి అఫ్రోజ్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## ప్రభుత్వ విద్యాలయాల్లో 96శాతం ఉత్తీర్ణత

రఘునాథపాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించారు. రఘునాథపాలెం కస్తూరిబా గురుకుల విద్యాలయాల్లో బి.చందుశ్రీ 93.3 జిపిఎ, ఎస్.హర్షిత 9.2, డి.సౌమ్య 9.2, బి.మహిమ 9.0, ఆర్.మోహన 9.0, కే.నవ్య 9.0 జిపిఏలు వారిగా ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో బోడు శ్రీనివాస్ తెలిపారు. ఇది ఇలా ఉండగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోయచలకలో ఎం.వివేకనంద 9.5 జిపిఎ సాధించడం రఘునాథపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌కె.రహిమ్‌పాషా కూడా 9.5 జిపిఎ సంపాదించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలైన వారిని అభినందించారు.

## భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కార్పొరేషన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:



భవిష్యత్తులో మరెన్నో కంపెనీలు అత్యుత్తమ ప్రతిభ సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నగర కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్ సూచించారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ఖిల్లా పరిధిలో మంగళవారం సిఎస్ సాఫ్ట్‌వేర్ సోల్యూషన్స్ కంపెనీ బ్రాంచిన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు సిఈవో షేక్ రషీద్ స్వాగతించి ప్రముఖులకు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంటె ముక్కల నాగేశ్వరరావు, మహ్మద్ ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త

సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## పది ఫలితాలలో సత్తా చాటిన కల్లూరు ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు



కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మంగళవారం వెలువడిన పది పరీక్షా ఫలితాలలో ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మండల పరిధిలోని బాలాజీ సెంచరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు వలసాల శరణ్య, తుమ్మలపల్లి సాత్విక, హనుమకొండ రవిచంద్రలు 10/10 సాధించారు. అలాగే సెంచరీ పాఠశాలకు చెందిన చింతపల్లి నేహా, కల్లూరు గురుకులంకు చెందిన కంచపోగు నవ్యలు 10/10 సాధించారు. నూరు శాతం ఫలితాలు సాధించడం పట్ల బాలాజీ స్కూల్ కరస్పాండెంట్ వలసాల బాలాజీ, ప్రధానోపాధ్యాయులు నరేంద్రకుమార్, సెంచరీ స్కూల్ హెచ్‌ఎం బర్ఖతుల్ల, యాజమాన్యం ఏకుపాటి కృష్ణారావు, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఎంఈఓ దామోదర ప్రసాద్, ఎంపిపి రఘు, జట్పిటిసి అజయ్‌కుమార్‌లతో పాటు మండల ప్రజలు ఉపాధ్యాయ బృందం తదితరులు వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మల్లూసారు తండా గ్రామంలో టీబీ నిర్ధారణ పరీక్షలు



తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్సూరుతండా గ్రామ పంచాయితీలో మంగళవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం మల్సూరు తండా గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి విచ్చేసిన వృద్దులు డయాబెటిక్, బిపి పరీక్షలు నిర్వహించి టిబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్‌వైజర్, వై. సురేష్, ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, ఆశా కార్యకర్త సరోజిని పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో లక్ష్య టాలెంట్ స్కూల్ విజయదుంధుభి

పెనుబల్లి, ప్రభాతవార్త



మంగళవారం వెలువడిన పదవ తరగతి - 2024 పరీక్షా ఫలితాలలో లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్దులు విజయకేతనం ఎగురవేశారు. ఈలప్రో లు ప్రేమ్‌చంద్ (కుప్పెన కుంట్ల), కాకనబోయిన హేమంత్ సాయి (లింగగూడెం)లు 10/10 జిపిఏ పాయిం ట్లు, పుత్సల మధు గీతిక, తెనాలి కీర్తి, రావుల లిఖిల్ 9.8 జిపిఏ పాయిం ట్లు సాధించగా మరో ఐదుగురు విద్యార్థులు 9.7 జిపిఏ పాయిం ట్లు సాధించారు. 22 మంది 9 జిపిఏ పాయింట్లకు పైగా సాధించారు. మొత్తం 41 మంది పరీక్షలు వ్రాయగా మొత్తం పాస్ అయి వంద శాతం రిజల్ట్ సాధించడం పట్ల ఇది వరుసగా 6వ సారి విజయం అని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# 4న తలసేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం

## -మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య వెల్లడి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

మే 4వ తేదీన తన పుట్టినరోజును పురస్కరించుకుని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణ నందు తలసేమియా బాధితుల కోసం మెగా రక్తదానం శిభిరంను నిర్వహించనున్నట్లు మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ ఎండి నామా కృష్ణయ్య వెల్లడించారు. మంగళవారం రాజేశ్వరపురం గ్రామ సమీపం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ కార్యాలయం



నందు ఆఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మెగా రక్తదానం శిభిరంను జరుపనున్నట్లు ఆయన చెప్పారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తాము రైతాంగ ప్రయోజనాల కోసమే నష్టాలలో ఉన్న ఇక్కడి పాలేరు షుగర్ ఫ్యాక్టరీని కొనుగోలు చేసామని ఆయన చెప్పారు. ప్రస్తుతం షుగర్ ఇండస్ట్రీ పరిస్థితి బాగా లేదని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తేనే షుగర్ ఇండస్ట్రీ ముందుకు సాగుతుందని ఆయన చెప్పారు. చెరుకు రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన చెప్పారు. 2023-24 సంవత్సరంకు గాను మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో 2లక్షల మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్‌ప్రసిడెంట్ కోటయ్య, కేన్‌మేనేజర్ అప్పారావు, హెచ్ఆర్ నరేష్ పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## లక్ష్మీపురం కేజీబీవీలో 100శాతం ఉత్తీర్ణత




*ముదిగొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :*

అనేక మంది తల్లిదండ్రులు లేని పిల్లలు రెక్కాడితే గాని డొక్కాడని పేదింటి విద్యార్థులు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలం ఉన్నత లక్ష్యాన్ని నిలబెట్టారు. ముదిగొండ న్యూ లక్ష్మీపురం కేజీబీవీ 10వ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాదించి తమ సత్తా చాటారు. గత 14ఏళ్ళలో 100శాతం ఫలితాలు రావడం ఇది తొలిసారి. ఈ పాఠశాలలో ఉపాధ్యాయునీలు, సిబ్బంది, పర్యవేక్షణ అధికారి ఎస్ఓ అంతా ఒకే కుటుంబంలా ఉంటూ విద్యా బోధన చేస్తారు. కేజీబీవీ ఉన్నతాధికారుల సూచనలు, ఆదేశాలను పాటిస్తూ విద్యార్థులకు శ్రద్ధతో విద్యనందించిన ఫలతమే ఈ ఎ100శాతం ఉత్తీర్ణత. ఈ బాలికల విద్యాలయం విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారుల అభినందనలు అందుకుంటుంది. ఖమ్మం జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేస్తోంది.

మంగళవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలతో లక్ష్మీపురం కేజీబీవీ 100శాతం ఫలితాలు సాధించింది. ఈ విద్యాలయం నుంచి 40మంది విద్యార్థినీలకు గాను 40మంది ఉత్తీర్ణులైయ్యారు. ఈ సందర్బంగా ఆ విద్యాలయం ఎస్ఓ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఇది ఇలా ఉంటే మొదటి స్థానంలో ఇద్దరు బి హారిక 8.8, జి ప్రణవి 8.8, 2వ స్థానంలో ఇద్దరు బి నాగేశ్వరి 8.7, వి రేమశ్రీ 8.7, 3వ స్థానంలో జే అనుష్క 8.3, బి ఝాన్సి 8.3, కె పల్లవి 8.3, కె శ్రావణి 8.3, జిపీఏతో కస్తూర్బా పాఠశాల టాఫర్‌గా గెలిచారని పేర్కొన్నారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మాట్లాడుతూ.... 100/100శాతం ఉత్తీర్ణతతో అంచలంచెలుగా రిజల్ట్ పెరుగుతున్నందుకు సంతోషాన్ని వ్యక్త పరిచారు. అలాగే ప్రత్యేక తరగతులతో ప్రతి ఒక్క విద్యార్దినిపై ప్రత్యేక దృష్టి సారించి అందరూ మంచి మార్కులతో పాస్ అవ్వడమే లక్ష్యంగా ఎంతో కష్టపడ్డ విద్యార్దినీలను, టీచర్లను, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## 2న ఆర్కేపురంలో బూడియా బాపు జాతర

*కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో మే 2న బూడియా బాపు జాతరను ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆంగోత్ రమేష్ సాధు మంగళవారం తెలిపారు. జాతర సందర్భంగా పూజా కార్యక్రమాలతో పాటు బోగ్ బండారో, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. జాతరలో పాల్గొనాలని వారిరువురిని సాధరంగా ఆహ్వానించినట్లు తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని రమేష్ సాధు కోరారు. అందుకు సంబంధించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను కూడా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్నికల సన్నాహాక సమావేశం

*కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహాక సమావేశంను పాత లింగాల గ్రామంలో బుధవారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కోరం కనకయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పగడాల మంజుల ప్రసంగిస్తారని తెలిపారు. మిత్ర పక్షాలు సీపీఎం, సీపీఐ, టీడీపీ మండల నాయకులు కూడా పాల్గొంటున్నందున కార్యకర్తలు సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని నర్సింహారెడ్డి కోరారు.

## రూ.10 వేలు వేతనం హామీని అమలు చేయాలి



*కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త:*

వంట కార్మికులకు ఇచ్చిన రూ.10 వేలు వేతనం పెంపు హామీని వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం వంట కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంఓలకి రాగానే నెలకు రూ.10 వేలువేతనం అందిస్తామని ఎన్నికల హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో విజయలక్ష్మీ, ప్రభావతి, లక్ష్మీ, సుశీల, మంగ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 23వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి హస్తం గుర్తుకు అత్యధిక ఓట్లు పడే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## కామేపల్లిలో 95.4ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులు

*కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో 10వ,తరగతి విద్యార్థులు 95.4శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 94శాతం, పాత లింగాలలో 100శాతం , ఎంజేపల్లిలో 98శాతం, గోవింద్రాలలో 96శాతం, కొమ్మినేపల్లిలో 85శాతం , మద్దులపల్లిలో 92శాతం, పొన్నెకల్లులో 100శాతం, బాసిత్‌నగర్‌లో 100శాతం, కేజీబీవీలో 93శాతం, కామేపల్లి ఆశ్రమ పాఠశాలలో 96శాతం విద్యార్థులు ఉత్తీర్ణతను సాదించిన్నట్లు ఆయన వెల్లడించారు. కాగా ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని దేవెండ్ల భవ్య 9.8 శాతం సాధించి మండల టాఫర్‌గా నిలిచారు.

### *10లో పొన్నెకల్ పాఠశాల 100శాతం ఉత్తీర్ణత*



10వ తరగతి పరీక్ష ఫలితాలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. కామేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్ధిని విద్యార్థులు పరీక్షలను రాశారు. పొన్నెకల్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 26మంది పరీక్షలు రాయగా అందరు పాసయ్యారు. అందులో అంగోత్ కార్తీక్ (9.2), సిహెచ్ స్వాతి (9.2) గ్రేడ్స్ సాధించారు. 100శాతం రిజల్ట్స్ రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.కోటేశ్వరమ్మ పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు మంచి పేరును తెచ్చినందుకు గాను గర్వపడుతున్నామని ఆమె తెలిపారు. ఆనందం వ్యక్తం చేసిన వారిలో ఉపాధ్యాయులు భూక్యా టంకు నాయక్, అజ్మీరా మంగు తదితరులున్నారు.

## కిషన్ కుటుంబాన్ని పరామర్శించిన పంచాయితీ వర్కర్ల సంఘం నాయకులు



*కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయితీకి చెందిన పంప్ ఆపరేటర్ బానోత్ కిషన్ ఇటీవల మృతి చెందడంతో కామేపల్లి మండల పంచాయితీ వర్కర్ల సంఘం తరుపున వారి కుటుంబానికి రూ.5వేలను ఆర్ధిక సహాయంగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కిషన్ మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల పంచాయితీ వర్కర్ల సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, కార్యదర్శి శీలపాక శేషయ్య, ప్రధాన కార్యదర్శి పింగళి నాగభూషణం, నరాటి రామ్మూర్తి, నాగపురి వంశీ, బోడ వెంకటేష్, జర్పల రామదాసు, ఎం.సురేష్, హతిరాం, హేమ్లా తదితరులు పాల్గొన్నారు.

## బర్లగూడెం ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఆర్దిక సాయం అందజేత



*కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన బానోత్ కిషన్ కుటుంబానికి బర్లగూడెం ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్దిక సాయం అందించారు. వాటర్ మెన్ బానోత్ కిషన్ గత 10రోజుల క్రితం మృతి చెందడంతో బర్లగూడెం ఉద్యోగస్తులు రూ.12,300లు ఆర్దిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షులు బానోతు వీరు నాయక్, బానోత్ కిషన్, బానోత్ బాపుసింగ్, బానోత్ లాల్‌సింగ్, దరావత్ హనుమ, బానోత్ యుగంధర్, బానోత్ దూప్‌సింగ్, మాలోత్ రాజ్‌కుమార్, భూక్యా సుమన్, ధరావత్ వీరు, ముడ్ రమేష్, బానోత్ శ్రీనివాస్, బానోత్ వంశీ, ధరావత్ రమేష్, మోతిలాల్, ఇస్లావత్ వీరన్న, ధరంసోత్ రామారావు, భూక్యా సురేష్, మాలోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపివి విద్వేష పూరిత రాజకీయాలు

- మోడీ అమిత్‌షాలపై కేసు నమోదు చేయాలి
- మత ఘర్షణతో లబ్ధిపొందే యత్నం
- పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు
- విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రభాతవార్త: బీజేపీ విద్వేషపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఇది అత్యంత దురదృష్టకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశ ప్రధాని వ్యాఖ్యలు దిగుజారుడు తనానికి అద్దం పడుతున్నాయని ప్రధాన మంత్రి పదవి స్థాయిని మోడీ దిగజార్చరని తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మోడీ పదేళ్ల కాలంలో ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోలేదన్నారు. రెండుకోట్ల ఉద్యోగాలు, సొంత ఇండ్లు, రైతుల ఆదాయం రెట్టింపు ఇలా ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని అన్నారు. గత ఎన్నికల్లో రాముడు, రామాలయం పేరుతో లబ్ది పొందారన్నారు. కానీ ఇప్పుడు రాముడుతో ఓట్లు రావాలని ముస్లిం, హిందువుల మధ్య చిచ్చుపెట్టే అసత్య ప్రచారాలకు శ్రీకారం చుట్టారన్నారని ఆరోపించారు. మంగళసూత్రాన్ని గౌరవించలేని మోడీ మంగళ సూత్రాల గురించి మాట్లాడడం సిగ్గుచేటని కూనంనేని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన 192 స్థానాల్లో బీజేపీ బాగా వెనుకబడి పోయిందని దీనితో హిందు, ముస్లింల మధ్య ఘర్షణ సృష్టిస్తున్నారని అదే సమయంలో విపక్ష నాయకులను వేదిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, హేమంత్ సోరేల్ మాదిరిగా ఇప్పుడు రేవంత్‌రెడ్డిని సైతం ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డిపై కేసుపెడితే మోడీ, అమిత్‌షాలపై కూడా కేసు పెట్టాలని కూనంనేని డిమాండ్ చేశారు. రాజ్యాంగం విరుద్ధంగా మోడీ మాట్లాడుతున్నారని అతనిపై కేసు నమోదు చేసిన తర్వాతే ఇతరులపై కేసులు నమోదు చేయాలని సూచించారు. బీజేపీ సోషల్‌మీడియా విష ప్రచారం చిమ్ముతుందని ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని చొప్పించే ప్రయత్నం జరుగుతుందన్నారు. నియంతృత్వ, నిరంకుశత్వం, స్వేచ్ఛలేని బీజేపీ పాలన పోవాలని కాంగ్రెస్‌కు 17 నియోజకవర్గాల్లో బేషరతుగా మద్దతునిస్తున్నామని అన్నారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె.జానిమియా పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో శ్రీవిద్య ప్రభంజనం

- వందశాతం ఉత్తీర్ణతతో విజయభేరి మోగించిన విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త: ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల ఫలితాలు మంగళ వారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో శ్రీవిద్య స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వందశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అత్యధికంగా 10 జీపీఏ ముగ్గురు విద్యార్థులు సాధించారు. బి.పావని, టి. ఉదయ్ ఆదిత్య, వి.నైషలను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వీరితో పాటు 9.8 జీపీఏలు 13 మంది విద్యార్థులు, 9.0కి పైగా జీపీఏలు 52 మంది విద్యార్థులు సాధించారు. వీరిని విద్యాసంస్థల సీఈవో చైతన్య కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యాసంస్థల జీఎం నరేష్ మాట్లాడుతూ... విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, అందుకు తగిన మౌలిక వసతులు కలినపంచడంలో శ్రీవిద్య ఎప్పుడు ముందంజలో ఉంటుందని,విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్ దృష్టిలో ఉంచుకొని ఇంకా ఎన్నో నదుపా యాలను ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవోతో పాటు ప్రిన్సిపాల్ నిరుపమ, అకడమిక్ కో ఆర్డినేటర్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'పది'లో జిల్లా వ్యాప్తంగా 90.39 శాతం ఉత్తీర్ణత

- అభినందనలు తెలిపిన కలెక్టర్ ప్రియాంక అలా
- గత ఏడాది కంటే 11.86 శాతం అధిక ఉత్తీర్ణత శాతం
- 87 పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత
- రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం మే 15 వరకు దరఖాస్తులు
- మే 16వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించవచ్చు
- ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సూచన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30 - ప్రభాతవార్త: 'చిన్నపిల్లలు బుడిబుడి అడుగులు వేస్తున్నప్పుడు ఎంత సంతోషంగా ఉంటుందో చదువులో పిల్లలు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించినప్పుడు కూడా అంతే సంతోషంగా ఉంటుంది... ఎందుకంటే జీవితంలో వారు వేసే తొలి అడుగు అది... చదువులో, తమ భవిష్యత్తులో వారు వేసే తొలిఅడుగు పదవ తరగతి ఉత్తీర్ణత కాబట్టి...'ప్రతీ ఒక్కరికీ పదవ తరగతి తొలి పరీక్ష... తొలి ప్రతిభ పట్టా... ఓ భారీ స్టేడీ రికార్డు కూడా ఇదే అవుతుంది... ఏ విద్యా ఫలితంలో నైనా ముగ్గురి కఠోర శ్రమ దాగి ఉంటుంది. గురువు, విద్యార్థి, తల్లిదండ్రులు... వీరి సమిష్టి కృషి సమిష్టి ఫలితం..

పిల్లల బాగోసాల అప్పుడే వారి బాగోగులు కోరుకుంటాం... పది తర్వాత చదువులపై కూడా సమిష్టి ఆలోచనలు జరగాలి. సరైన నిర్ణయాలు చేయాలి. అప్పుడేఉ సరైన బాట కలిసపంచిన వారమవుతారు. పిల్లల ప్రతిభ పాఠవాలను అనుసరించి తదుపరి విద్యా ఎంపిక జరగాలి. ఇదే చాలా కీలకం. వారి విద్యా ప్రమాణాలను అంచనా వేయకుండా మన ఆకాంక్షలను వారిపై రుద్దకూడదు. పిల్లల ప్రజ్ఞ బోధించిన మాస్టర్లకు బాగా తెలుస్తుంది. వారిని అనుసరించిన తల్లిదండ్రులకు కూడా తెలుస్తుంది. ఈ నేపద్యంలో ఇంటర్ విద్య కోర్సు ఎంపిక ఎంతో ప్రధానం అవుతుంది. ఇంటర్ నుంచి పిల్లలపై దృష్టి మరింత పెరగాలి. వారి ఇష్టఅయిష్టాలను తెలుసుకుంటూ ముందుకు సాగాలి. నిత్యం వారితో మాట్లాడుతుండాలి. వారి బాగోగులు చూస్తుండాలి. వారికి విద్యకు అవసరమైన నదుపాయాలు కల్పించాలి. వారి విద్యా ప్రమాణాలు నిత్యంపరిశీలిస్తూ ఉండాలి. అలా ఇంటర్, డిగ్రీ, తర్వాత కోర్సులు పూరన తయ్యేలా తల్లిద oడులు ప్రధాన భూమిక పోషించాలి. ఇవన్నీ చేస్తే తప్పక మీ పిల్లలు మీరు కోరుకున్న రథసారథులవుతారు. మీ ఆకాంక్షలను నెరవేరుస్తారు. విద్యారంగంలో పాతికేళ్ల అనుభవంతో చెప్తున్న అనుభవపూర్వక మాటలివి.



### - అభినందనలు తెలిపిన కలెక్టర్

నేడు విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంచి ఫలితాలు సాధించినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలను అందజేశారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు 12,294 మంది విద్యార్థులలో 5875 మంది బాలురు, 6419 మంది బాలికలు ఉన్నారు. బాలురు 5181 మంది ఉత్తీర్ణత సాధించి 88.19 శాతంలో నిలిచారు. బాలికలు 5931 మంది ఉత్తీర్ణత సాధించి 92.40 శాతంలో ఉన్నారు. మంచి ఉత్తీర్ణత సాదించి ఫలితాల్లో ముందంజలో నిలిచిన బాలికలతో పాటు బాలురకు కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 11.86 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### - 'పది'లో జిల్లా వ్యాప్తంగా 90.39 శాతం ఉత్తీర్ణత

పదవ తరగతి పరీక్ష ఫలితాలను మంగళవారం బోర్డు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫలితాల జాబితాలో మన జిల్లా 26వ స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 12,294 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 5875 మంది బాలురు, 6419 మంది బాలికలు ఉన్నారు. 5181 మంది బాలురు ఉత్తీర్ణత సాధించి 88.19 శాతంగా ఉండగా బాలికలు 5931 మంది ఉత్తీర్ణత సాధించి 92.40 శాతం ఉన్నారు. బాలురు కంటే బాలికలు 4.21 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 78.53 శాతం ఉతీనతర్ణత ఉండగా ఈ ఏడాది 90.39 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచారు. గ తేడాది కంటే 11.86 శాతం అధిక ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 87 పాఠశాలలు వందశాతం ఉతీనతర్ణత సాధించగా అందులో ప్రైవేట్ పాఠశాలలు 35, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 52 ఉన్నాయి. అదే విధంగా 10 జీపీఏ 70 మంది విద్యార్థులు సాధించగా వారిలో 68 మంది ప్రైవేట్ విద్యార్థులు, ఇద్దరు ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాల విద్యార్థుల ఉన్నారు. జీరోశాతం ఒక్క పాఠశాల అదికూడా ప్రైవేట్ పాఠశాల.

### - మే 16వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించవచ్చు : డీఈవో వెంకటేశ్వర చారీ

పదవ తరగతి ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు మే 16వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించుకునేందుకు అవకాశం కల్పించారు. రీ కౌంటింగ్,రీ వెరిఫికేషన్ కోసం విద్యార్థులు మే 15వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఫీజు చెల్లించుకునేందుకు అవకాశం ఉందని, ఫెయిల్ అయిన వారి కోసం కలెక్టర్ సూచనలతో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించడం జరిగిందని, ఇందుకు సహకరించిన హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులకు, ఉత్తీర్ణులైన విద్యార్థులకు డీఈవో ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లాలోని ఆళ్లపల్లి, కరకగూడెం మండలాలు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, బూర్గంపాడు మండలం 78 శాతంతో చివరిస్థానంలో నిలిచారు.










# ఆటో డ్రైవర్ల కడుపుకొట్టిన కాంగ్రెస్

**ఎన్నికల ప్రచారంలో నామ నాగేశ్వరరావు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సు పేరుతో ఆటో డ్రైవర్ల కడుపు కొట్టిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని ఓటు అడిగేందుకు వెళ్లినప్పుడు తనతో చెప్పి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నామ పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంనగరంలో ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికులను కలుసుకొని ఆయన తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అదే విధంగా ఆటో డ్రైవర్లను కలుసుకొని తమ పరిస్థితిని తెలుసుకున్న నామ కాంగ్రెస్ వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆయన హామీ ఇస్తూ ఆటో ఎక్కి ఆటో డ్రైవర్‌గా మారి ఆటో నడుపుతూ వారిని ఉత్సాహపరిచారు. మీ అందరి



ఆశీర్వాదంతో రెండుసార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్‌కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న రోజువారి కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్థించారు.

**- ఆటోవాలాగా నామ-**

ఈ సందర్భంగా నామ స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యారు. ఆటోడ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు. అనంతరం నామ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతకాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తమ సమస్యలను నామకి వివరించి, ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడడం తనను ఎంతగానో కలిచివేసిందని నామ పేర్కొన్నారు. కేసీఆర్‌పాలనలో ఎలా ఉండేది ఇప్పుడెలా ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని నామ కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మం, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రియాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామభవ్యతేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు, తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి, గోపిసందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉత్తీర్ణులైన టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ విద్యార్థులకు అభినందనలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ గురుకులం ఖమ్మం రీజియన్‌లో నడుపబడుతున్న పాఠశాలల విద్యార్ధిని, విద్యార్ధుల యొక్క పదవ తరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ తెలిపారు. ఖమ్మం రీజియన్‌లోని టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ భద్రాచలం, సుదిమళ్ళ, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం, వైరా కళాశాలలో 74 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 465 మంది పాసయ్యారని, 9 మంది ఫెయిలయ్యారని, 98.10 శాతం వచ్చిందని, టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ దమ్ముపేట, కేవీసీడీ సైట్, గుండాల, ఎస్‌వోఈ ఖమ్మం, టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ సింగరేణి, తిరుమలాయపాలెం కళాశాలలో బాలురు 436 మంది పరీక్షలు రాయగా 900 మంది పాసయ్యారని, 10 మంది ఫెయిల్ అయ్యారని, 98.90 శాతం పర్సంటేజీ వచ్చిందని ఆయన తెలుపుతూ, టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ బాలికల కళాశాల వైరాలో చదువుతున్న కొత్తపల్లి ఉదయశ్రీ 10/10 గ్రేడ్ వచ్చిందని, ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాసిన బాల, బాలికలకు కొత్తపల్లి ఉదయశ్రీకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బలరాంకు భారీ మెజార్టీ ఇద్దాం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం**

**-కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి**

**-ఎమ్మెల్యే డా.తెల్లం**

చర్ల ప్రభాతవార్త :

మే 13న జరగనున్న మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన పోరిక బలరాం నాయక్‌కు ఓటేసి భద్రాద్రి నియోజకవర్గం నుంచి బలరాంకు భారీ మెజార్టీ ఇద్దామని, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. చర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని, ఇక దేశంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే మంచిదని అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, ఇక మోడీ ఇంటికి పోవడం ఖాయమని ఆయన అన్నారు. బలరాంనాయక్‌ను గెలిపించుకోవ దానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయా లని పిలుపునిచ్చారు. ఇందుకోసం పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. పిలుపునిచ్చారు. ఇందుకోసం పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు నేడు సుఖశాంతులతో జీవిస్తున్నారని, ఆరు గ్యారెంటీలను ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వీరయ్య పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత స్థానిక ఎన్నికలు కూడా జరగబోతున్నాయని కష్టపడే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు పెద్ద పీట కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ కో.ఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్, కో.ఆర్డినేటర్ నున్న రామకృష్ణ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్కే రసూల్, యశోద రాంబాబు, రౌతు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, మహిళా అధ్యక్షుడు మడకం పద్మ, ఎంపీటీసీ ఎస్సీ సెల్ సల్మాన్, కర్నాటి మధు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చేపల చెరువు నిర్మాణం ద్వారా గిరిజనులకు ఉపాధి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

చర్ల, ప్రభాతవార్త :

నిరుపేదలైన గిరిజన రైతులు జీవన భృతి పెంపొందించుకోవడానికి చేపల చెరువుల (షిఫ్ పాండ్) నిర్మాణం చేసుకుని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని లెలిన్ కాలనీకి చెందిన నిరుపేద గిరిజన రైతు కుంజా రాజేష్, కృష్ణ తమ సొంత



పొలం ఒకవైపు వాలుగా ఉండి చేపల చెరువు నిర్మాణానికి అణువుగా ఉందని, తనకు ఆర్థిక సహాయం కల్పిస్తే చేపల చెరువు నిర్మాణం చేపట్టి జీవనోపాధి కల్పించుకుంటానని పీవో దృష్టికి తీసుకురాగా చేపల చెరువు నిర్మాణానికి సంబంధించిన పొలాన్ని ఆయన పరిశీలించి ఆర్థిక సహాయం అందిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ రైతు యొక్క పొలం ఒకవైపు కుంట తరహాలో ఉండి గుట్టపై నుంచి వచ్చే నీరు తన పొలంలో నుంచి బయటకు పోయి కొంత నీరు పొలంలో నిల్వ ఉండడంతో అది చెరువు నిర్మాణానికి అనుకూలంగా ఉండడంతో పొలంను పరిశీలించడం జరిగిందని పీవో అన్నారు. చేపల చెరువు నిర్మాణం చేపట్టడం అంత సులభం కాదని, చెరువులో ఎప్పుడు నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలని, చేపల పెంపకానికి అనువుగా చెరువు చుట్టూ గేట్లు వేయించాలని ఆయన అన్నారు. సరైన సమయంలో చేప విత్తనాలు చెరువులో వేసి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుని అవి పెద్దవి కాగానే వాటిని అమ్ముకుని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి అశోక్, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నది జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పోరిక బలరాం గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యలు పిలుపు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు పిలుపునిచ్చారు. బలరాంనాయక్ గెలుపు కోసం మంగళవారం దుమ్ముగూడెం మండలంలో వారు పర్యటించారు. లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ .. బలరాంనాయక్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో.ఆర్డినేటర్ రామకృష్ణ, నియోజకవర్గ కో.ఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, డింగి సందీప్‌రెడ్డి, సిద్ది ప్రవీణ్, మధుకూరి వెంకటరావు, మట్టా శివాజీ, కెల్లా శేఖర్, నటరాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరుగుల రాణి పాయంకుమారికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం కోయనర్సాపురం గ్రామానికి చెందిన పరుగుల రాణి ఆదివాసీ క్రీడాకారిణి పాయం కుమారికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని దాతలు అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆదివాసీ క్రీడాకారిణి పాయం కుమారి రాష్ట్ర జాతీయ పరుగు పందెంపోటీల్లో తమ ప్రతిభను చాటింది. ప్రస్తుతం కుమారి ఛత్తీస్‌ఘడ్‌లోని అకాడమీలో శిక్షణ పొందుతుంది. ఆమె శిక్షణ కొరకు తమ వంతు సహాయంగా దుమ్ముగూడెం మండలానికి ఉబ్బా వేణు, పలువురు స్నేహితులు కలిసి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, పరుగుల పోటీల్లో తన సత్తాను చాటి ఏజెన్సీకు మంచిపేరు తీసుకురావాలని, నిరుపేద కుటుంబానికి చెందిన పాయం కుమారికి పలువురు దాతలు సహకరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## మిర్చి కూలీల వద్ద ప్రచారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డి మిర్చి తోటలోని కూలీల వద్ద మంగళవారం ప్రచారం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఓటు వేసి గెలిపించాలని, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు, రైతు కూలీలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి వివరించారు.